# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 07 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 06/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రాజధాని అమరావతిలో టెండర్లకు ఈసీ అనుమతి



## మరో రెండు పథకాలకు
# ముహూర్తం ఖరారు..

**ఏపీ ప్రజలకు పండుగలాంటి వార్త**

ఇవాళ జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో మంత్రులకు సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. వచ్చే మూడు నెలల పాటు జనంలోకి వెళ్లాలని.. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు బాధ్యత తీసుకోవాలని చెప్పారు. వచ్చే విద్యా ఏడాది నుంచి తల్లికి వందనం ప్రారంభం చేయనున్నట్టు తెలిపారు.

ఇవాళ్టి కేబినెట్ సమావేశంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. 21 అంశాలను ఏపీ కేబినెట్ ఆమోదించింది. పారిశ్రామిక వేత్తలకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. అదే సమయంలో అటు మంత్రులు.. ఇటు అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు, ఆదేశాలు ఇచ్చారు. కేబినెట్ భేటీ తర్వాత మంత్రులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. ఐదు కీలక సూచనలు చేశారు. వచ్చే మూడు నెలల పాటు జనంలోకి వెళ్లాలి. ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. గేర్ మార్చి.. శాఖల పరంగా పనితీరు మెరుగుపర్చుకోవాలన్నారు. ఇక అధికారులకు సైతం కీలక ఆదేశాలు ఇచ్చారు. వచ్చే విద్యా ఏడాది నుంచి తల్లికి వందనం అమలుకు సిద్ధమవ్వాలన్నారు. వచ్చే విద్యా ఏడాది ప్రారంభమయ్యేలోపే డీఎస్సీ పోస్టుల భర్తీ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ విధివిధానాలు రూపొంచించాలన్నారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని.. అలాగే ఏప్రిల్‌లో మత్స్యకార భరోసాపై దృష్టి పెట్టాలన్నారు సీఎం చంద్రబాబు. పనితీరు ఆధారంగా మంత్రులకు ర్యాంకులు కూడా ఇచ్చారు. గేర్ మార్చాలి.. మంత్రులు ప్రజల్లోనే ఉండాలని చంద్రబాబు అంటున్నారు.

## సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో..
# ముందుకెళ్తున్నాం..!!

**'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పిదమే..**

- రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉంది
- అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించింది
- 'పేద ప్రజల అభ్యున్నతి కోసమే మా కార్యక్రమాలు ఉంటాయి
- దేశానికి ఎదురయ్యే సమస్యలను తెలివిగా పరిష్కరించాలి
- విద్యారంగం అభివృద్ధి దిశగానే మా ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయి
- పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం..: ప్రధాని మోదీ విమర్శలు



**ఢిల్లీ:** 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' అనే భావనను కాంగ్రెస్ నుంచి ఆశించడం తప్పిదమే అవుతుందని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగం స్ఫూర్తిదాయకంగా, ప్రభావవంతంగా ఉందని కొనియాడారు. అది మనందరికీ ముందుకు సాగే మార్గాన్ని చూపించిందని పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ రాజ్యసభ లో ప్రసంగించారు. "పేద ప్రజల అభ్యున్నతి కోసమే మా కార్యక్రమాలు ఉంటాయి. పదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్నాం. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో ముందుకెళ్తున్నాం. దీనిని కాంగ్రెస్ నుంచి ఆశించడం పెద్ద తప్పిదమే అవుతుంది. అది వారి ఆలోచన పరిధిని దాటి ఉంటుంది. ఆ పార్టీ మొత్తం ఒక కుటుంబానికే అంకితమైంది. నేషన్ ఫస్ట్ అనేది మా విధానం. దేశానికి ఎదురయ్యే

..2వ పేజీలో

## 20 లక్షల ఉద్యోగాలు తప్పక ఇస్తాం.. ఎన్నికల హామీ
# నిలబెట్టుకుంటాం..!!

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలి
- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించాం..
- వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించాం
- విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలి
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వేమంత్రి ఆరా
- కేంద్రం నుంచి రావాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి కృతజ్ఞతలు
- రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తాం
- రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని కలుస్తాం
- ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశాం
- గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు భారీగా తగ్గారు
- ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్

2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మర్చిపోలేదని, వాటిని నెరవేరుస్తుందని ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఎన్నికల హామీ మేరకు రాష్ట్ర నిరుద్యోగులకు తమ ప్రభుత్వం 20లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు..

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి అండగా ఉండాలని కేంద్ర మంత్రులను కోరినట్టు ఏపీ ఐటీశాఖమంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి కేంద్ర మంత్రులకు వివరించానన్నారు. వివిధ శాఖల మంత్రులతో ఆయా సమస్యలపై చర్చించామని, విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు సాయం చేయాలనికోరినట్లు ఆయన తెలిపారు.





## రాజకీయాలకు విజయసాయి
# గుడ్‌బై..


**స్పందించిన జగన్**

**అమరావతి:** వైకాపాను వీడిన రాజ్యసభ ఎంపీలపై ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ స్పందించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వాసం ముఖ్యమన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో వ్యక్తిత్వం తగ్గించుకుంటే ఎలా?అని ప్రశ్నించారు. విజయసాయిరెడ్డి సహా పార్టీ నుంచి వెళ్లిపోయిన అందరికీ ఇదే వర్తిస్తుందన్నారు. ఇంకా ఒకరో.. అరో వెళ్లిపోయేవాళ్లుంటే వాళ్లకైనా అంతేనని వ్యాఖ్యానించారు. వైకాపా నేడు ఉందంటే అది నాయకుల వల్ల కాదని చెప్పారు. ఇటీవల విజయసాయిరెడ్డి వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాజకీయాల నుంచి పూర్తిగా వైదొలుగుతున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో జగన్ స్పందించారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గాలి.. బడులు తెరిచేనాటికి...
# డీఎస్సీ పూర్తవ్వాలి..!!

ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు.

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం**



- వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలి
- ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలి
- అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలి
- కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలి
- కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలి
- సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు తగ్గాలి
- సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు
- విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
- ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి
- నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి : సీఎం చంద్రబాబు ఆదేశం

2లో

**అమరావతి:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత ఆయన కొద్దిసేపు మంత్రులతో మాట్లాడారు. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మంత్రులు కీలకంగా వ్యవహరించి ప్రచారం నిర్వహించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలుపై మంత్రులతో చర్చించారు. ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అన్నదాత సుఖీభవకు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలకు రాష్ట్రం మరో రూ.14 వేలు కలిపి ఇచ్చే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్రంతోపాటు మూడు విడతలుగా రాష్ట్రం ఆర్థిక సాయం ఇవ్వాలని యోచిస్తున్నట్లు

# స్కూల్ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## ఫిబ్రవరి 26, 27 రోజుల్లో వరుస సెలవులు వస్తున్నాయ్!

**తెలుగు రాష్ట్రాల్లోని విద్యాసంస్థలకు ఫిబ్రవరి నెలలో ఆదివారాలు కాకుండా అదనంగా మరో రెండు రోజులపాటు వరుసగా సెలవులు రానున్నాయి. ఇప్పటికే జనవరి నెల మొత్తం వరుస సెలవుతో ఎంజాయ్ చేసిన విద్యార్థులు.. ఫిబ్రవరి నెలలో కూడా సెలవులు రావడం సంబరం చేసుకుంటున్నారు. అసలింతకీ ఈ రెండు రోజులు సెలవులు ఎందుకు వచ్చాయో తెలుసా..**

కొత్త ఏడాది ప్రారంభం నుంచే తెలుగు రాష్ట్రాల్లోని విద్యా సంస్థలకు భారీగా సెలవులు వచ్చాయి. ఇప్పటికే న్యూఇయర్, సంక్రాంతితోపాటు ఇతర సెలవులంటూ జనవరి నెల మొత్తం జాలీగా గడిచిపోయింది. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ప్రస్తుతం విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. మరోవైపు ఫిబ్రవరి నెలలో కేవలం ఆదివారాలు తప్ప మరే సెలవులు లేవు. ఈ నెలలో నాలుగు ఆదివారాలతో పాటు శివరాత్రి పండగ సెలవు మాత్రమే ఉంది. ఈ 5 రోజులు కాకుండా ఫిబ్రవరి నెల సెలవుల జాబితాలో మరో సెలవు కూడా చేరే అవకాశం కనిపిస్తుంది. అందుకు కారణం.. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలే కారణం. ఇప్పటికే ఆయా స్థానాలకు నోటిఫికేషన్ వెలువడగా నామనేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. గ్రాడ్యుయేట్ తో పాటు టీచర్ ఎమ్మెల్సీ



స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల సందర్భంగా ఆయా జిల్లాలోని స్కూళ్లకు పోలింగ్ రోజున సెలవు రానుంది. గ్రాడ్యుయేట్ ఉద్యోగులు, స్కూల్ టీచర్లు ఈ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా ఫిబ్రవరి 27న స్కూళ్లకు సెలవు ఇవ్వాల్సిందే. గతంలో టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ రోజున సెలవు ప్రకటించిన సర్కార్.. ఈసారి కూడా సెలవు ఇచ్చే అవకాశం ఉంది. ఇక మరోవైపు ఫిబ్రవరి 26వ తేదీన శివరాత్రి పండగ వస్తుంది. ఆ రోజు పబ్లిక్ హాలిడే కాబట్టి సెలవు వస్తుంది. దీంతో ఫిబ్రవరి 26, 27 రెండ్రోజులు సెలవులు రానున్నాయి. శివరాత్రి తర్వాత తెలంగాణతో పాటు ఏపీలో.. రెండు రాష్ట్రాల్లో ఒకేరోజు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు అలాగే వరంగల్-ఖమ్మం-నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. దీంతో తెలంగాణలో ఈ జిల్లాల్లో సెలవురానుంది. అటు ఏపీలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు గ్రాడ్యుయేట్ స్థానాలకు, విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు జరిగే ఈ జిల్లాల్లోని విద్యాసంస్థలకు సెలవు వుంటుంది.

### సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ నినాదంతో

# ముందుకెళ్తున్నాం..!!

**(మొదటిపేజి తరువాయి)** సమస్యలను తెలివిగా పరిష్కరించాలి. విద్యారంగం అభివృద్ధి దిశగానే మా ప్రభుత్వ పథకాలన్నీ ఉంటాయి" అని వెల్లడించారు. భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలో రాజ్యాంగ విలువలను తుడిచిపెడుతోందని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. వాటికి ప్రధాని కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌ను కాంగ్రెస్ ద్వేషించిందన్నారు. ఆయనకు భారతరత్న ఇచ్చేందుకు నిరాకరించిందన్నారు. కానీ ఇప్పుడు వారు బలవంతంగా జైభీమ్ అని పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. "నెహ్రూజీ ప్రధానిగా ఉన్న సమయంలో ముంబయిలో కార్మికులు నిరసనలు చేపట్టారు. అక్కడ ఒక ప్రముఖ కవి మజ్రూహ్ సుల్తాన్‌పురి ఒక కవిత చదివారు. తర్వాత ఆయన్ను జైల్లో పెట్టారు. ఇక కార్మికుల ఆందోళలో పాల్గొనందుకు ప్రముఖ నటుడు బలరాజ్ సాహ్నీని కూడా జైలుకు పంపారు. ప్రముఖ గాయని లతా మంగేష్కర్‌జీ సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్.. వీర్ సావర్కర్‌పై ఒక కవిత రచించారు. దానిని ఆకాశవాణిలో పాడి వినిపించాలనుకున్నారు. కానీ ఆయన జీవితకాలం ఆకాశవాణిలో పాడకుండా నిషేధం విధించారు" అని కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. సమాజంలో కులం అనే విషాన్ని నింపే ప్రయత్నాలు జరుగుతున్నాయని హెచ్చరించారు.

### 20 లక్షల ఉద్యోగాలు తప్పక ఇస్తాం..

# ఎన్నికల హామీ నిలబెట్టుకుంటాం

**(మొదటిపేజి తరువాయి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆరా తీసి నట్లు తెలిపారు. కేంద్రం నుంచి రా వాల్సిన బిల్లులు త్వరగా ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన కేంద్రానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్రభు త్వం 20లక్షల ఉద్యోగాలు ఇస్తామనే హామీకి కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ సేవలు, గ్రీన్ హైడ్రోజన్, రెన్యువబుల్ ఎనర్జీ విస్తరిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా పలువురిని



కలుస్తామని అన్నారు. ఫీడ్ బ్యాక్ తీసుకునేందుకే ప్రశాంత్ కిశోర్‌ను కలిశామని, గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు భారీగా తగ్గారని మంత్రి లోకేష్ అన్నారు. ఐదేళ్లలో పాఠశాలల్లో చదివే విద్యార్థులు 45 లక్షల నుంచి 32 లక్షలకు తగ్గినట్లు లోకేశ్ మీడియాకు వివరించారు.

**తెలంగాణ 'టాస్' పరీక్షల ఫీజు గడువు ఫిబ్రవరి 13 వరకు పెంపు..** తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) పరిధిలో ఏప్రిల్ నెలలో పది, ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు చెల్లించవల్సిన ఫీజు గడువును పొడిగిస్తూ ప్రకటన జారీ చేసింది. తాజా ప్రకటన మేరకు రూ.50 ఆలస్య రుసుంతో ఫిబ్రవరి 10వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చని టాస్ సంచాలకుడు పీవీ శ్రీహరి ఓ ప్రటకనలో తెలిపారు. తత్కాల్ కింద ఫిబ్రవరి 11 నుంచి 13వ తేదీ వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

### ప్రభుత్వ గురుకులాల్లో

# ఆగని మృత్యుఘోష..

**మరో విద్యార్థిని అనుమానాస్పద మృతి!**

**రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో గత కొంతకాలంగా విద్యార్థులు వరుసగా మృత్యువాత పడుతున్నారు. మరికొందరు తీవ్ర అస్వస్థతో ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఇంత జరగుతున్నా రేవంత్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సర్వత్రా విమర్శలకు తావిస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా మరో విద్యార్థిని గురుకుల హాస్టల్ లో అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించింది..**



**మహబూబ్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు విద్యార్థుల పాలిట మృత్యు కుహరాల్లా మారాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల గురుకుల విద్యార్థులు పదుల సంఖ్యలో మృత్యువాత పడగా.. వందలాది మంది విద్యార్థులు ఆస్పత్రుల పాలయ్యారు. మౌలిక సదుపాయాల కొరత, ఫుడ్ పాయిజన్ కారణంగా అధిక మంది విద్యార్థులు అనారోగ్యం బారీన పడుతున్నారు. మరికొంత మంది విద్యార్థులు తాము చదువుతున్న గురుకులంలోనే ఆత్మహత్య చేసుకుని మరణించారు. ఇంత జరుగుతున్నా రేవంత్ సర్కార్ కనీసం దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించకపోవడం విడ్డూరం. ఈ క్రమంలో తాజాగా మరో గురుకుల విద్యార్థిని అసువులు బాసింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని గురుకులంలో విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మరణించి కనిపించింది. ఈ విషాద ఘటన గురువారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ గురుకుల హాస్టల్లో కల్వకుర్తికి చెందిన ఆరాధ్య బాలనగర్ మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఏం జరిగిందో తెలియదుగానీ ఆరాధ్య క్లాస్ రూంలోనే ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం 6:30 గంటలకు ఆరాధ్య సీలింగుకి వేలాతూ కనిపించడంతో తోటి విద్యార్థులు గమనించి టీచర్లకు చెప్పడంతో అంతా కలిసి హుటాహుటిన షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ హాస్పిటల్‌కు తరలించగా.. అప్పటికే విద్యార్థిని చనిపోయిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో విద్యార్థిని బంధువులు గురుకుల విద్యాసంస్థ ఎదుట ఆందోళన చేపట్టారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## రాజధాని అమరావతిలో టెండర్లకు ఈసీ అనుమతి




**అమరావతి:** ఏపీ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులకు సంబంధించి టెండర్లు పిలిచేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) అనుమతిచ్చింది. కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో సీఆర్‌డీఏ పరిధిలో చేపట్టబోయే పనులకు అనుమతి కోసం ఇటీవల సీఆర్‌డీఏ అధికారులు ఈసీకి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఈసీ.. రాజధానిలో పనులకు అభ్యంతరం లేదని లేఖ ద్వారా స్పష్టం చేసింది. టెండర్లు పిలిచేందుకు అనుమతించింది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక మాత్రమే టెండర్లు ఖరారు చేయాలని లేఖలో పేర్కొంది.

### విద్యుత్ ఛార్జీలు తగ్గాలి..

# బడులు తెరిచేనాటికి డీఎస్సీ పూర్తవ్వాలి

**(మొదటిపేజి తరువాయి)** తెలిపారు. బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. సమగ్ర పవర్ మేనేజ్‌మెంట్‌తో రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ పథకాలను వేగవంతం చేసేలా కలెక్టర్లు, విద్యుత్ ఎస్ఈలకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**మంత్రులు గేరు మార్చాలి...** శాఖల పరంగా మంత్రుల పనితీరు మెరుగుపడాలని సీఎం అన్నారు. అందరూ గేరు మార్చాలని సూచించారు. "మొదటి ఆరు నెలలు మంత్రుల



పనితీరును అంతగా పట్టించుకోలేదు. ఇకపై ఎవరినీ ఉపేక్షించను. నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ఆప్కోస్ ద్వారా కాకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందిని శాఖల వారీగా తీసుకోవచ్చు. వాట్సప్ గవరెన్స్‌కు మంచి స్పందన వస్తోంది. వివిధ పథకాల అమలు తీరుపై చేయిస్తోన్న సర్వేల్లో సానుకూల స్పందన వస్తోంది" అని అన్నారు.

**సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం...** ఇకపై నాణ్యమైన, పోషక విలువలు కలిగి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిగింది. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ వివరించారు. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో తీసుకొచ్చిన మార్పులను లోకేశ్ ప్రస్తావించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సహకారాన్ని లోకేశ్ కోరారు. ఈ పథకం అమలుకు అవసరమైన నాణ్యమైన పోషకాలు కలిగిన సన్న బియ్యం పౌరసరఫరాల శాఖ వద్ద అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ తెలిపారు.

## బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ



ఎన్నికల ముందు, చంద్రబాబు గారి నోట మాట ఏమిటంటే.. బాబు ష్యూరిటీ. భవిష్యత్తు గ్యారెంటీ. కానీ, ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే.. బాబు ష్యూరిటీ. మోసం గ్యారెంటీ అన్నట్లుగా మారింది. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ అన్నాడు. మ్యానిఫెస్టోలో 143 హామీలు ఇచ్చి, ఇంటింటికీ ప్రచారం చేశారు. ఇంకా ఆ హామీలకు గ్యారెంటీ అంటూ బాండ్లు చూపారు. ఇంటింటికీ పంచారు. అమలు చేయలేకపోతే చొక్కా పట్టుకోమన్నారు. నిలదీయమన్నారు. అప్పుడు మీరిచ్చిన బాండ్లు ఏమయ్యాయి? మ్యానిఫెస్టో ఏమైంది? పంచిన పాంప్లెంట్లు ఏమయ్యాయి? ఎవరి చొక్కా పట్టుకోవాలి.

**రికార్డు స్థాయిలో అప్పులు:** మరోవైపు రాష్ట్ర అప్పులు ఈ 9 నెలల్లోనే రికార్డుల బద్ధలు కొట్టాయి. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో అప్పులు చేయలేదు. 9 నెలల కాలంలోనే బడ్జెటరీ అప్పులే రూ.80,827 కోట్లు. ఇంకా అమరావతి పేరు చెప్పి ఇప్పటికే తెచ్చిన అప్పులు. తేబోతున్న అప్పులు మరో రూ.52 వేల కోట్లు. ఇందులో ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.15 వేల కోట్లు. జర్మనీ కెఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు. హడ్కో నుంచి రూ.11 వేల కోట్లు. సీఆర్‌డీఏ కమిట్ అయిన అప్పులు మరో రూ.21 వేల కోట్లు. ఇవికాక మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ద్వారా మరో రూ.8 వేల కోట్లు, ఏపీ ఎండీసీ ద్వారా తేబోతున్న అప్పులు మరో రూ.5 వేల కోట్లు. అన్నీ కలిపితే ఇప్పటికే చేసిన, తెస్తున్న అప్పులు ఏకంగా రూ.1.45 లక్షల కోట్లకు పైగానే. ఇది నిజంగా రికార్డు. ఎవరూ బద్దలు కొట్టలేని రికార్డు.

**పథకాలన్నీ పాయే..:** పిల్లల చదువుల కోసం ఇచ్చిన అమ్మ ఒడి పాయే.. రైతు భరోసా పథకం పాయే.. వసతి దీవెన పాయే.. విద్యా దీవెన అరకొర. చేయూత లేదు. ఆసరా లేదు. సున్నా వడ్డీ, ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎగనామమే. వాహనమిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, చేదోడు, తోడు, లా నేస్తం... గతంలో ఉన్న పథకాలన్నీ పాయే.. పిల్లలకు ట్యాబ్‌లు ఇచ్చే పథకం కూడా పాయే.. నేను అడుగుతున్నా. రూ.1.45 లక్షల కోట్ల అప్పులు. చేసినవి. చేస్తున్నవి. ఎవరి జేబులోకి పోతున్నాయి?

**ఉద్యోగాలు లేవు. ఉన్నవే ఊడగొట్టారు:** ఈ 9 నెలల కాలంలో కొత్త ఉద్యోగాలు లేకపోగా, ఉన్న ఉద్యోగాలే ఊడగొట్టారు. 2.60 లక్షల వాలంటీర్ల ఉద్యోగాలు ఊడగొట్టాడు. 18 వేల మంది బెవరేజెస్ కార్పొరేషన్ ఉద్యోగాలు పాయే.. ఫైబర్‌నెట్, ఏపీఎండీసీ, ఫీల్డ్ అసిస్టెంట్స్, వైద్య ఆరోగ్య శాఖ.. ఆయా విభాగాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు తీసేశారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగస్తులను కూడా సచివాలయాల నుంచి తరలించి, వేరే శాఖల్లో సర్దుతున్నారు. అలా ఆ ఉద్యోగాలు కుదిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులనూ మోసం చేశారు. మీ ప్రభుత్వం రాగానే ఐఆర్ (మధ్యంతర భృతి) అన్నాడు. 9 నెలలైంది. ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఉద్యోగులకు మెరుగైన పీఆర్‌సీ అన్నాడు. ఉన్న పీఆర్‌సీ ఛైర్మన్‌ను బలవంతంగా రాజీనామా చేయించారు. కొత్త పీఆర్‌సీ వేయలేదు. ఒకటో తేదీనే జీతాలు అన్నాడు. ఒకే ఒక నెల మాత్రమే ఇచ్చాడు. తర్వాత ఏనాడూ ఇవ్వలేదు. మూడు డీఏలు పెండింగ్. ట్రావెల్ అలవెన్స్‌లు, సరెండర్ లీవ్స్, మెడికల్ రీయింబర్స్‌మెంట్.. అన్నీ పెండింగ్. చివరకు ఉద్యోగస్తులకు సంబంధించిన జీఎల్ఐ, జీపీఎఫ్ కూడా తాను వాడేస్తున్నాడు.

**రాష్ట్రంలో ఇదీ పరిస్థితి. ఆర్థిక విధ్వంసం అంటే ఇదీ.**

**రాష్ట్ర సంపద అమ్మేస్తున్నారు:** సొంత వనరులు పెరిగేలా, ఆదాయాలు పెరిగేలా.. పోర్టు బేస్డ్ ఇండస్ట్రియలైజేషన్ దిశగా.. మా ప్రభుత్వ హయాంలో ఏకంగా నాలుగు పోర్టుల నిర్మాణం చేపట్టాం. మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం ఈ మూడు ప్రభుత్వ రంగంలో కట్టడం మొదలుపెట్టి.. వాటిలో రామాయపట్నం పనులు దాదాపు 75 శాతం పూర్తి చేశాం. ఎన్నికల కోడ్ రాకుండా ఉండి ఉంటే, మా హయాంలోనే మొదటి షిప్ కూడా వచ్చేది. మూలపేట, మచిలీపట్నం పోర్టుల పనులు కూడా చాలా వేగంగా జరిగాయి. దాదాపు 40 శాతం పనులు పూర్తయ్యాయి. 10 ఫిషింగ్ హార్బర్ల పనులు కూడా వేగంగా జరిగాయి. వాటిలో ఒకటి, రెండు మా హయాంలోనే ప్రారంభించాం. ఇంకొకటి ఎన్నికల కోడ్ వల్ల ఆగిపోతే.. దాన్ని ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభించారు. భవిష్యత్తులో వీటి విలువ కొన్ని లక్షల కోట్లు. కానీ, వాటిని కూడా స్కామ్‌లు చేస్తూ, అమ్మకానికి పెట్టారు. 17 కొత్త మెడికల్ కాలేజీలు అమ్మకానికి పెట్టారు. వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో పార్లమెంటు నియోజకవర్గాల వారీగా 17 మెడికల్ కాలేజీల పనులు మొదలు పెట్టి, వాటిలో 5 కాలేజీలను ప్రారంభించాం. మరో 5 మెడికల్ కాలేజీలు ఈ ఏడాది ప్రారంభం కావాల్సి ఉంది. పనులు కూడా జరిగాయి. వచ్చే 5 ఏళ్లలో దేశవ్యాప్తంగా 75 వేల మెడికల్ సీట్లు ఇస్తామని, ఈ ఏడాది 10 వేల సీట్లు ఇస్తామని కేంద్రం చెబుతుంటే, ఒక్క మన రాష్ట్రం మాత్రమే ఆ మెడికల్ సీట్లు వద్దంటూ లేఖ రాసింది.

**అంతా స్కామ్‌లమయం:** చంద్రబాబు దృష్టిలో సంపద సృష్టి అంటే.. దానర్థం. తన ఆస్తులు పెంచుకోవడం. తన వారి ఆస్తులు మాత్రం పెంచుకోవడం. ఈరోజు ఇసుక స్కామ్. గతంలో ప్రభుత్వానికి ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చేది. ఈరోజు ఒక్క రూపాయి రావడం లేదు. మరోవైపు గతంలో అమ్మిన రేటు కంటే డబుల్ రేటుకు అమ్ముతున్నారు. అంటే సంపద సృష్టి చంద్రబాబు జేబులో జరుగుతోంది. రాష్ట్ర ఆదాయం ఆవిరై పోతోంది. మద్యం షాప్‌లు ప్రభుత్వం నడిపితే, వాటిని ప్రైవేటువారికి అప్పగించారు. ఆ ప్రక్రియలో ఎన్ని అక్రమాలు చేశారో అందరం చూశాం. లాటరీ విధానంలో షాప్‌లు ఇచ్చినా, వారికి మాత్రమే దక్కేలా చేశారు. మళ్లీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో బెల్ట్ షాప్‌లకు వేలం పాటలు నిర్వహించారు. ఎక్కడా నియంత్రణ లేదు. బెల్టుషాప్‌లో అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారు. ప్రతి నియోజకవర్గంలో పేకాట క్లబ్‌లు. చివరకు మండల, గ్రామ స్థాయిలో కూడా పేకాట క్లబ్‌లు వచ్చాయి. కాంట్రాక్ట్‌ల్లో మొబిలైజేషన్ విధానం: అవినీతి ఏ స్థాయిలో జరుగుతోంది అంటే.. కాంట్రాక్టర్లకు పనులిచ్చే కార్యక్రమంలో మొబిలైజేషన్ విధానం తెచ్చారు. గతంలో అది లేదు. పనులయ్యాకే బిల్లులు ఇచ్చేవారు. ఇప్పుడు దాన్ని మార్చి, కాంట్రాక్టర్లు పని చేయకపోయినా ఫరవాలేదు. నీకు అలాట్‌మెంట్లోనే 10 శాతం మొబిలైజేషన్ కింద ఇస్తాం. అందులో 8 శాతం మాకివ్వు. మిగిలింది నీవు తీసుకో అంటున్నారు. మా హయాంలో జ్యుడీషియల్ ప్రివ్యూ ఉండేది. దాన్ని రద్దు చేశారు. రివర్స్ టెండరింగ్ విధానం ఉండేది. దాన్నీ తీసేశారు. ఇన్ని చేస్తున్న తమను ఎవరైనా ప్రశ్నిస్తే, అణిచి వేయడానికి రెడ్‌బుక్ రాజ్యాంగం నడిపిస్తున్నారు. ఎవరైనా అడిగితే దారుణంగా వేధిస్తున్నారు.

**చీటింగ్‌లో చంద్రబాబు పీహెచ్‌డీ:** చీటింగ్‌లో పీహెచ్‌డీ తీసుకున్న వ్యక్తి చంద్రబాబు. ఆయన నటన ఎలా ఉంటుంది అంటే.. తానిచ్చిన హామీలు తానే ఎగరగొడతాడు. మళ్లీ చాలా బాధగా ఉంది. ఆవేదనగా ఉందని, రాష్ట్రం క్లిష్ట పరిస్థితిలో ఉందని, భయం వేస్తుందని కూడా అంటాడు. రాష్ట్రం ధ్వంసం అయిపోయిందని కూడా అంటాడు. ఇవన్నీ కాక, ఆ అనేటప్పుడు ఆ చేతులు ఊపడం, మాట్లాడడం.. దానవీర శూర కర్ణ.. ఎన్టీఆర్ సినిమా మీరు చూసి ఉంటారు. ఆయనకు కాదు, నటనలో అవార్డు ఇవ్వాల్సింది. చంద్రబాబుగారికి నటనలో అవార్డు ఇస్తే బాగుంటుంది.

**స్లో పాయిజన్‌లా..:** ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పాను. చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమే అని చెప్పాను. పులి నోట్ల తల పెట్టినట్లే అని చెప్పాను. అయినా ప్రజలు పొరపాటు పడ్డారు. చంద్రబాబుగారు ప్రజలను వంచించే కార్యక్రమం, మోసం చేసే కార్యక్రమం.. ఒక పద్ధతి ప్రకారం స్లోగా పాయిజన్ ఎక్కిస్తుంటాడు. తన అబద్ధాల ఫ్యాక్టరీ నుంచి ఒక అబద్ధం తీస్తాడు. దాన్ని ఎల్లో మీడియా రకరకాల పద్ధతుల్లో పబ్లిసిటీ ఇస్తారు. చంద్రబాబు తప్పేమీ లేదని, రాష్ట్ర పరిస్థితి బాగాలేదు కాబట్టి, ఆయన ఏమీ ఇవ్వలేకపోతున్నారని బిల్డప్ ఇస్తారు.

**కాగ్ రిపోర్ట్‌పైనా వక్రీకరణ:** క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్. 2014%-%19 మధ్య సగటు మూలధన వ్యయం రూ.13,860 కోట్లు కాగా, మా హయాంలో 2019%-%24 మధ్య అది రూ.15,632 కోట్లు. ఇంకా మూలధన వ్యయంలో సోషల్ సర్వీసెస్ కింద చేసిన ఖర్చును ఒకే ఏడాది చూపిస్తూ.. 2018%-%19లో తాము అందు కోసం రూ.2,866 కోట్లు ఖర్చు చేస్తే.. మా ప్రభుత్వ హయాంలో 2022%-%23లో అది కేవలం రూ.447 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని చెబుతూ.. తన హయాంలో ఎంతో ఖర్చు చేసినట్లు ప్రచారం చేశాడు. నిజానికి చంద్రబాబు హయాంలో 2014%-%19 మధ్య సగటు ఆ వ్యయం రూ.2437 కోట్లు కాగా, మా హయాంలో అది సగటు వ్యయం అక్షరాలా రూ.5224 కోట్లు.

**ఎవరి హయాంలో వాస్తవ అభివృద్ధి? :** చంద్రబాబు హయాంలో 2014%-%19 మధ్య దేశ జీడీపీలో రాష్ట్ర వాటా 4.47 శాతం కాగా.. వైయస్సార్‌సీపీ హయాంలో అది 4.80 శాతం. చంద్రబాబు దిగి పోయే నాటికి, 2018%-%19లో రాష్ట్ర తలసరి ఆదాయంలో మనం దేశంలో 18వ స్థానంలో ఉంటే.. అదే మేము దిగిపోయే నాటికి తలసరి ఆదాయంలో 15వ స్థానానికి ఎదిగాం. 2019-%24 మధ్య మన ప్రభుత్వ హయాంలో దేశంతోనే పోటీ పడ్డాం. మన ప్రభుత్వం ఉన్న హయాంలో దేశ జీడీపీ పురోగతి 9.34 శాతం అయితే, రాష్ట్ర జీడీపీ 10.23 శాతం చొప్పున పెరిగింది. పారిశ్రామిక రంగం జీవీఏ. అంటే పారిశ్రామిక రంగం ఉత్పత్తుల విలువ మొత్తం చూస్తే.. చంద్రబాబు దిగిపోయే నాటికి మన రాష్ట్రం 11వ స్థానంలో ఉంటే, మా హయాంలో 9వ స్థానానికి ఎదిగాం.

సూర్య



## వన్యమృగ సంరక్షణ చట్టంపై
# అవగాహన కల్పించాలి

**కాంగ్రెస్ నేత కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి06సూర్య న్యూస్:** వన్యప్రాణుల నిమిత్తం ఏర్పాటుచేసిన వన్యమృగ సంరక్షణ చట్టంపై అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి తిరుపాల్



రెడ్డి, వెంగళరెడ్డిలు ప్రభుత్వాలను కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవించే హక్కు ప్రతి జీవికి ఉందని 1972లో వన్య మృగ చట్టం ఏర్పాటు చేశారన్నారు అడవి జంతువులను వేటాడినా, వధించినా నేరమని చట్టం చెబుతుందన్నారు జీవావరణంలోని ప్రతి జంతువుకూ ప్రాధాన్యం ఉందన్నారు ముఖ్యంగా వన్యప్రాణులు సహజ పర్యావరణ వ్యవస్థలో విడదీయలేని భాగమని తెలిపారు. వన్య ప్రాణులను రక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. సింహాద్రిపురం మండలంలో రైతు పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ కంచె తగులుకుని చిరుత పులి మరణించిందన్నారు. అయితే ఆ రైతు ఉద్దేశపూర్వకంగా చిరుతని చంపాలనే ప్రయత్నం చేయలేదని తాము భావిస్తున్నామన్నారు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సాగుచేసిన పంటను అడవి జంతువులు ధ్వంసం చేస్తే ఆ రైతు ఎంతో నష్టపోతాడు వ్యవసాయంలోనే ఆ నష్టాన్ని పూడ్చుకోవాలంటే ఎంతో శ్రమించాల్సి వస్తుంది ఇప్పుడు పులి మృతి చెందిన సంఘటనలో వన్యమృగ సంరక్షణ ప్రకారం చర్యలు తీసుకుంటే ఆ రైతు కుటుంబం ఎంతో నష్టపోతుందన్నారు పంట రక్షణ కోసం పొలం చుట్టూ విద్యుత్ తీగలు అమర్చడం తప్పే అన్నారు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే వన్యమృగ సంరక్షణ చట్టంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు అడవుల్లో తలదాచుకున్న పులులను బంధించి వాటిని ప్రత్యేకంగా వన్యప్రాణి సంరక్షణ కోసం చట్టపరంగా ఏర్పాటు చేసిన జంతు ప్రదర్శనశాల, అభయారణ్యము తదితర ప్రాంతాలకు తరలించాలని వారు కోరారు.

## టీడీపీలోకి చేరిన వారు వైస్సార్సీపీ కి
# సంబంధం లేదు

**మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య**

**మంత్రాలయం ఫిబ్రవరి0 6 సూర్య న్యూస్ :** మంత్రాలయం కి చెందిన వైఎస్సార్సీపీ పలు కుటుంబాలు టీడీపీ లోకి చేరారనే వార్త నిజం కాదని పార్టీ లోకి చేరిన వారికి



వైఎస్సార్సీపీ కి ఎలాంటి సంబంధం లేదని మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాయరదర్శిని హొటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు ఏ వైస్సార్సీపీ కార్యకర్త కుడా టీడీపీ లోకి చేరలేదని పార్టీ కి సంబంధం లేని సాధారణ వ్యక్తులను, ఉపాధి కూలీలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి చేరినట్లు ప్రకటన ఇస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కె. మల్లికార్జున, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్ స్వామి నాయకులు శివకుమార్, జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## హొళగుందలో ప్రమాదవశాత్తు
# 3 గడ్డివాములు దగ్ధం

**పట్టించుకోని రెవెన్యూ అధికారులు..!**

**హొళగుంద ఫిబ్రవరి 06సూర్య న్యూస్:** హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక 4వ వార్డు దిడ్డి కాలనీకి చెందిన రైతులు కుద్లుర్ రజాక్, ముల్లా అబ్దుల్లా లకు చెందిన 3



గడ్డివాములు ప్రమాదవశాత్తు మంటల్లో దగ్ధమయ్యాయి. ఒక్కసారిగా ఎగిసిన మంటల్లో గడ్డివాములు పూర్తిగా కాలిబూడి దయ్యాయి. గమనించిన స్థానికులు, యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి నీళ్ళ ట్యాంకులతో మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.స్థానికులు మంటలను ఆర్పడానికి ఎంత ప్రయత్నం చేసినా మంటలు అదుపు కాకపోవడంతో రైతు అబ్దుల్ రజాక్ చెందిన రూ.80000 విలువ గల రెండు గడ్డివాములు, ముల్లా అబ్దుల్లా కు చెందిన 40000 విలువ గల ఒక గడ్డివామి మంటల్లో కాలి పూర్తిగా దగ్ధమయ్యాయి. అయితే రెవిన్యూ సిబ్బంది ఎవరు కూడా సంఘటన స్థలం వైపు కన్నెత్తి కూడా చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.ఎంతో కష్టపడి మూగజీవాల కోసం ఏర్పాటు చేసుకున్న గడ్డివాములు దగ్ధమవడంతో రైతులు బోరున విలపించారు.మంటల్లో గడ్డివాములు కాలి పోవడంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మాజీ పార్లమెంట్ సభ్యుడు వెంకటస్వామి వర్ధంతి వేడుకలు

**నాయుడుపేట ఫిబ్రవరి 06సూర్య న్యూస్** మాజీ పార్లమెంటు సభ్యుడు మాజీ ఐఏఎస్ అయినా ఎస్ వెంకటస్వామి 13వ వర్ధంతి సందర్భంగా నాయుడుపేట నందు బిజెపి



నాయకులు, కార్యకర్తలు ఆయన స్మరించుకుంటూ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పాల సుబ్రహ్మణ్యం ,జిల్లా ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు విజయభాస్కర్,సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొని అన్నా క్యాంటీన్లో కయ్య ఖర్చు వారి భరిస్తూ పేదలకు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఏఎస్ అధికారిగా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేశారని రిటైర్డ్ అయిన అనంతరం పేదలకు మరింత సేవా కార్యక్రమాలు అందించాలని తాపత్రయముతో బిజెపిలో చేరి తిరుపతి పార్లమెంటు సభ్యుడిగా గెలిచిన వెంటనే మారుమూల గ్రామాలకి రోడ్లు లేని ఆ రోజుల్లో రోడ్లు వేయించిన ఘనత ఆయనకే దక్కుతుందని.. బడులు, రోడ్లు, పేదలకు ఇల్లు, ఇలా ఆయన చేసిన పేదల కోసం కార్యక్రమాలు చెప్పుకుంటూ పోతే తరగదని ఆయన నేటి తరానికి ఆదర్శమూర్తిని మేమందరం ఆయన అడుగుజాడలు నడుస్తూ పేద ప్రజలకు మరింత సేవా కార్యక్రమాలు చేసే విధంగా ఆయన సేవా కార్యక్రమం మమ్మల్ని ప్రోత్సహిస్తుందని అనేక విధాలుగా ఆయన కొనియాడి స్మరించుకొని నివాళులర్పించారు.

# ప్రమాదంలో గాయపడిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**చనిపోయిన మహిళా కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**

**అందరికీ అండగా ఉంటానని భరోసా..బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ రామస్వామికి వినతి**

**ఉదయగిరి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** కొండాపురం మండలం వెలిగండ్ల గ్రామ సమీపంలో ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఆటోలో వ్యవసాయ పనుల కోసం ప్రయాణం చేస్తున్న గరిమెన పెంట గ్రామస్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంలో ఎస్.కె దిల్ మేషా అనే మహిళ మృతి చెందింది. ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంటనే కావలిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారిని అడిగి వివరాలు సేకరించారు. ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ రామస్వామికి తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అంతకుముందు కావలిలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్న ఎమ్మెల్యే ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబానికి అండగా ఉంటానని మృతురాలు కుమారుడుతో తెలియజేశారు. 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ



ప్రమాదంలో ఒకరు మృతి చెందగా 6 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆటో వాహనదారులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించ కూడదు అని తెలిపారు. ఆ విధంగా అధికారులు కూడా దృష్టి సాధించాలన్నారు. వాహనదారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తుంది అన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. అందరూ పేదవారు వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగించేవారని వారందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు, ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఆ ప్రదేశంలో ఉన్న పోలీస్ మరియు ఆర్టీవో అధికారులతో జరిగిన సంఘటనపై వివరాలు సేకరించారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా న్యాయం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంట ఆయన సోదరుడు కాకర్ల సునీల్, టిడిపి నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

## వాహనాలు నడిపేటప్పుడు...
# అప్రమత్తత మరియు నియంత్రణ అవసరం


**ధర్మవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** ధర్మవరం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ రెడ్డప్ప రోడ్డు పై వాహనాల్లో వెళ్ళేటప్పుడు వాహనంపై నియంత్రణ మరియు రోడ్డుకు



ఇరువైపులా అప్రమత్తతతో ఉండాలని. అప్పుడే ప్రమాదాలను నివారించేందుకు ఆస్కారం ఉంటుంది అని టూ టౌన్ సీఐ రెడ్డప్ప పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఐ రెడ్డప్ప. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ లైసెన్స్ అప్లై చేసుకోవాలి అని. లైసెన్స్ లేనిదే రోడ్డు పై వాహనాలు నడపకూడదని అలా వెళితే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినపుడు నేడు ఫోటోలు వీడియోలు తీసుకుంటూ ఉంటున్నారే తప్ప వారిని కాపాడే ప్రయత్నం ఎవరూ చేయటం లేదని ఇది చాలా బాధాకరమైన విషయం అని ఆయన పేర్కొన్నారు.అందుకే కేంద్ర ప్రభుత్వం గుడ్ సమారిటన్ పేరిట అవార్డులను తీసుకొచ్చిందని. ప్రమాద బాధితులకు సహాయం చేసే వారికి కేంద్రం ద్వారా రూ. 5000 రివార్డు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్. అధ్యాపకులు కృష్ణయ్య, హరీష్. శ్రీనివాసులు,శిరీష బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి కృషి

**కొత్తపేట ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేస్తున్న రాజశేఖర్ విజయానికి కూటమి పార్టీ నాయకులు కృషి



చేస్తున్నారు. కొత్తపేట కళానగర్ వినాయకుని గుడిలో పూజలు జరిపించి కొత్తపేట నియోజక వర్గ ఎమ్మెల్యే సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బండారు సంజీవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రాష్ట్ర తిరోగతిని రాష్ట్ర పరిస్థితులను అవగతం చేసుకుని వైసీపీ ప్రభుత్వానికి స్వస్తి పలికి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవడం జరిగిందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్ పరిపాలన సాగిస్తున్నారని సంజీవ్ అన్నారు. అప్పుల్లో కూరికిపోయిన రాష్ట్రాన్ని ప్రగతి పదంలో తీసుకురాటానికి చేస్తున్న ప్రయత్నాలు విజ్ఞులైన మీ అందరికీ తెలుసునని రాష్ట్ర అభివృద్ధి కాంక్షించి కూటమి ప్రభుత్వ నాయకత్వాన్ని బలపరుస్తూ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కి ఓటు వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బండారు సంజీవ్ తో పాటు నియోజకవర్గ పరిశీలకులుగా విచ్చేసిన పోలుపర్తి వెంకట గణేష్ కుమార్ కంఠంశెట్టి శ్రీను, ధర్నాల రామకృష్ణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు, ముత్యాల భాబ్జి, పాలూరి సత్యానందం, గాలి దేవర, పుల్లయ్య నాయుడు, గుబ్బల మూర్తి,భీరా ఇస్సాక్, విళ్ళ మారుతి,మిద్దె ఆదినారాయణ,యల్లమెల్లి జగన్మోహన్,చోడపనీడి బాస్కరరావు, దేవపాటి వెంకటేశ్వరరావు, ముద్రగడ సుబ్బారావు, సంపత కనకేశ్వరావు, అద్దంకి చంటిబాబు, పెనుమళ్ల అన్నవరం, తమ్మన సాయి, ప్రసాద్ చిక్కం,హనుమంతు, బూసి వెంకటరమణ,కముజు శ్రీను, నక్క.విజయ్, ముద్రగడ,పణి వై.ప్రభాకర్ పి. ఆశీర్వాదం కె.శ్రీను టి.రాజు పావని పి. లక్మి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి డిఇఓ, భిక్షపతి

**వేములపల్లి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కృషి చేయాలని డిఇఓ, బి. బిక్షపతి అన్నారు. గురువారం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందితో సమావేశం



నిర్వహించారు. విద్యార్థులతో మా ట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మాట్లాడు తూ పదవ తరగతి, ఇంటర్మీ డియట్ పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ను కేటాయించి ప్రిపరేషన్ చేయాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని ,ఆహార విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీరి వెంట ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్, మోడల్ స్కూల్ సిబ్బంది ఉన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ గోల్డెన్ జుబ్లీ వార్షికోత్సవం

**చాగల్లు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న చాగల్లు మండలంలోని చాగల్లు గ్రామంలో ఉన్న మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ 50వ వార్షికోత్సవ ఏర్పాట్లు పూర్తయినట్లు కమిటీ సభ్యులు లక్కోజు



వెంకటేశ్వరరావు బుధవారం తెలియజేశారు ఈ నెల 8వ తేదీ శనివారం కార్యక్రమం జరుగుతుందన్నారు కార్యక్రమానికి వీరబ్రహ్మేంద్రస్వామి ఎనిమిదో తరం మునిమనవడు వీరభద్ర స్వాములు దంపతులు హాజరవుతారని తెలియజేశారు కావున భక్తులు అందరు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయ వంతం చేయాలని కమిటీ పెద్దలు కోరారు .

## ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...
# నిప్పు లేకుండా చేసే వంటకాల ప్రదర్శన

**గుంతకల్లు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** స్థానిక ఎస్ కె పి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ (మహిళా సాధికారిక సమితి) ఆధ్వర్యంలో వివిధ విభాగపు విద్యార్థిని విద్యార్థులు నిప్పు లేకుండా వంట చేసే విధానం ( కుకింగ్ ఫుడ్ విత్ఔట్ ఫైర్ ) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిప్పు లేకుండా చేసే వివిధ వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు పట్టణంలోని శస్త్ర జూనియర్ కళాశాల మరియు ఎస్కేపి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం ఆశాంతం తిలకించారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికారిక సమితి కోఆర్డినేటర్ వాణిశ్రీ అలాగే కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య మరియు కళాశాలలోని అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మయ్య






మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం మరియు ఇంధనం పొదుపు చేయడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని పిల్లలలోని ఈ సృజనాత్మకతను ప్రేరేపించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు అందర్నీ అభినందించడం జరిగింది.మహిళా సాధికారక సమితి కోఆర్డినేటర్ వాణిశ్రీ మాట్లాడుతూ పర్యావరణంలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారిస్తూ 'నిప్పు లేకుండా వివిధ రకాల వంటకాలు చేయడం పిల్లలలోని నైపుణ్యతకు అద్దం పడుతుందని ఇలాంటి కార్యక్రమాలను ముందు నిర్వహిస్తూ విద్యార్థిని విద్యార్థుల్లోని సృజనాత్మకతను పెంపొందించడానికి తోడ్పడుతామని ఆమె పేర్కొన్నారు.

# ముద్దటమాగి గ్రామంలో 3 గడ్డివాములు దగ్ధం – 2 లక్షల ఆస్తి నష్టం







**హొళగుంద ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** మండలంలోని స్థానిక ముదటమాగి గ్రామంలో 3గడ్డివాములు అగ్నికి ఆహుత అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామంలో కే.ఈరన్న కు సంబంధించిన మూడు గడ్డివాములు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి పూర్తిగా కాలిపోయాయని, సమాచారం తెలిసిన వెంటనే స్థానికులు ఫైర్ ఇంజన్ కుసైతం సమాచారం చేర్చారు. ప్రత్యేక కాకుండా గ్రామస్తులు హుటాహుటిన గడ్డివాముల వద్దకు వచ్చి గడ్డివాములను ఆర్పేందుకు ప్రయత్నం చేసే లోపే విపరీతమైన ఎండ కారణంగా గడ్డివాములకు అగ్ని వ్యాపించడంతో ఫైర్ ఇంజన్ వచ్చి అగ్నిని ఆర్పేలోపే గడ్డివాములు కాలి బూడిదయ్యాయని వారు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే ఫైర్ ఇంజన్ లో అక్కడికి చేరటానికి ఆలస్యం కావడంతో స్థానికులు వాటిని ఆర్పేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ఘటన స్థలికి సర్పంచ్ తనయుడు రమేష్, కానిస్టేబుల్ లు అనిల్, నాయక్ వెల్ఫేర్ అసిస్టెంట్ రవి నాయక్, చేరుకొని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే బాధితుడు కే.ఈరన్న సుమారు 12 ఎకరాల గడ్డి, పశువుల కోసం సమకూర్చామని ప్రస్తుతం మూడు గడ్డివాములు కాలిపోవడంతో సుమారు రెండున్నర లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. గడ్డిని ఆర్పేందుకై గ్రామస్తులు అబ్దుల్లా ,మాజీ వాలంటీర్ లక్ష్మన్న, గొల్ల తిమ్మారెడ్డి,సిద్దప్ప, మైలారి, లక్ష్మన్న, గర్జప్ప, పంపాపతి తదితరులు ఫైర్ ఇంజన్ తో పాటు కలిసి బిందెలతో గడ్డివాములను ఆర్పారు. ప్రభుత్వం బాధితుడికి సహాయం అందించే ఆదుకోవాలని స్థానికులు పేర్కొన్నారు.

సూర్య
శుక్రవారం 07 ఫిబ్రవరి, 2025

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్

# గెలుపు మండలికే వన్నె తెస్తుంది

**పేరాబత్తుల సత్యవేణి మరియు వనమాడి మోహన్ వర్మ**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపు మండలికే వన్నె తెస్తుందిని





పేరాబత్తుల రాజశేఖర్ సతీమణి పేరాబత్తుల సత్యవేణి, శాసన సభ్యులు వనమాడి కొండబాబు కుమారుడు వనమాడి మోహన్ వర్మ పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం పేరాబత్తుల రాజశేఖర్ సతీమని పేరాబత్తుల సత్యవేణి, కాకినాడ సీటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కుమారుడు వనమాడి మోహన వర్మ ఎం ఎస్ ఎన్ డిగ్రీ కాలేజీ, ఎ ఎస్ డి ఉమెన్స్ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల మరియు ఆంధ్ర పాలిటెక్నిక్, ఫిషిరీస్ కార్యాలయం, మున్సిపల్ స్కూల్స్ నందు పర్యటించి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులు, విద్యావంతులు, మేధావి వర్గాల ఆశీస్సులతో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ శాసనమండలలో ప్రశ్నించి పోరాటం చేయడం జరుగుతుందని కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందునే రాష్ట్ర ప్రజలు నిర్భయంగా ప్రశాంతంగా జీవిస్తున్నారని జగన్ దుర్మార్గం విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విరామం లేకుండా పని చేస్తున్నారని కేంద్రంలో రాష్ట్రం కీలకం కాబట్టే కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ఎక్కువ నిధులు తీసుకురావడం జరుగుతుందని విద్యావంతులు మేధావులు ఉద్యోగస్తులు పేరాబత్తుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలుపించాలని నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వ పథకాలు సబ్సిడీలను సద్వినియోగం చేసుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుదలకు రాజశేఖర్ కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, పేరాబత్తుల వరప్రసాద్, వనమాడి హనీషా మోహన వర్మ, పలివెల రవి అనంత కుమార్, కోపనాతి నాగకుమారి, పిర్ల లక్ష్మీ ప్రసన్న, కొనాడ ప్రకాష్, చొక్కా గిరి, ఎం.డి ఆన్సర్, పాలిక నాని, రమ్య, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 17న ఇర్రిపాకలోశ్రీశ్రీశ్రీ శివకేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం

# శరవేగంగా కొన సాగుతున్న పనులు

**పనులు పరిశీలించిన టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**కాకినాడ /జగ్గంపేట బ్యూరో ఫిబ్రవరి 06సూర్య న్యూస్** జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున





స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే శ్రీ శ్రీ శ్రీ శివ కేశవ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గురువారం పండితులతో కలిసి టీటీడీ బోర్డు నెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే నెలలో నిర్వహించిన కోటి పార్దేవ శివలింగాల మహా రుద్రాభిషేకం నిర్వహించి ఏలేరు నది లో నిక్షిప్తం చేసిన ప్రదేశంలో శ్రీశ్రీశ్రీ శివకేశవల ప్రతిష్ట మహోత్సవం ఫిబ్రవరి 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని 17వ తేదీ ఉదయం 11: 55 నిమిషాలకు ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి శివ కేశవులను దర్శించుకుని తరిస్తారని అన్నారు. ముఖ్యంగా ప్రాచీన ఇతిహాసాలలో శివుడు కేశవుడు ఒకే స్థలంలో ఉండి భక్తులను ఆశీర్వదిస్తే ఆ ప్రాంతమంతా సుభిక్షంగా ఉంటుందని ప్రగాఢ నమ్మకంతో భక్తులు విశ్వసిస్తారని ఈ ప్రాంతంలో శివ కేశవులను ప్రతిష్టిస్తున్నామని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాణింగపల్లి సత్య పవన్ కుమార్ ఆచార్యులు, నిరంజన ఆచార్యులు, కామేశ్వర శర్మ, బో దిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, కాంద్రు శ్రీనివాసరావు, ఫణీంద్ర, గోవింద్, గద్దె నాని, కానూరి కాసులు, నామసాని త్రాసు తదితరులు పాల్గొన్నారు.

### జెడ్ పి పి హై స్కూల్ నందు ఉన్న 600 మంది

# విద్యార్థిని విద్యార్థులకు ఎవర్నెస్ ప్రోగ్రాం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** కాకినాడ మహిళా పోలీసు స్టేషన్ కు అనుబంధంగా పనిచేస్తున్న మహిళా రక్షక్ పోలీసు బృందం సర్పవరం వద్ద ఉన్న జిల్లా





ప్రజా పరిషత్ హై స్కూల్(జెడ్ పి పి హై స్కూల్ నందు ఉన్న 600 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఎవర్నెస్ ప్రోగ్రాం చేయ్యడం జరిగింది. ఈ ప్రోగ్రాం నందు పాల్గొన్న హై స్కూలు అమ్మాయిలకు, అబ్బాయిలకు మహిళా రక్షక్ గురించి వివరిస్తూ సైబర్ క్రైమ్ గురించి తెలియపరుస్తూ టిప్-లైన్ కేసుల పట్ల అవగాహన కల్పిస్తూ సేఫ్ టచ్ అండ్ అన్ సేఫ్ టచ్ గురించి వివరిస్తూ విద్యార్థులకు తమ కెరీర్ పట్ల ఉండవలసిన బాధ్యతను తెలియపరుస్తూ వారికి ఎవర్నెస్ ప్రోగ్రాం చేయడం జరిగింది. ప్రోగ్రాం అనంతరం ఎమర్జెన్సీ నెంబర్లు అయిన 112 ,1930 మరియు 9494933233 ఇచ్చి ఏమైనా ఇబ్బందికర పరిస్థితులు ఉన్న , ఎవరైనా వేధింపులకు గురవుతున్నా పైన పేర్కొన్ననెంబర్లకు తెలియపరచవలసిందిగా ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగింది.

# సూర్య వెలుగు కథనానికి విశేష స్పందన


**చెత్తాచెదారానికి నిలయాలుగా ప్రభుత్వ కార్యాలయాలు అన్న శీర్షికకు స్పందించిన సంబంధించిన అధికారులు**







**హొళగుంద ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రికలో బుధవారం వెలువడిన చెత్త చదరానికి నిలయాలుగా ప్రభుత్వ కార్యాలయాలు అన్న కథనానికి ఎట్టకేలకు ప్రభుత్వ అధికారులు స్పందించారు. దీంతో గురువారం ఉదయాన్నే ప్రభుత్వ కార్యాలయాల వద్ద మేజర్ గ్రామపంచాయతీ చలువది రంగమ్మ తనయుడు చల్వాది పంపాపతి పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు మరియు స్థానిక ఎంపీడీవో విజయ లలిత, తాసిల్దారు



చెత్తాచెదారానికి నిలయాలుగా

ప్రభుత్వ కార్యాలయాలు..!

ప్రభుత్వ కార్యాలయాలా.... చెత్త చదరానికి నిలయాలా....!

నిజాముద్దీన్ తదితరులు పంచాయితీ సిబ్బందితో కలిసి కార్యాలయ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చదరాన్ని కాస్త ఊడ్చేసి, కార్యాలయాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచారు. దీంతో కార్యాలయాలకు వచ్చిన ప్రజలు సంతోషం వ్యక్తపరిచారు. అలాగే పంచాయతీ సిబ్బంది సైతం అధికారుల మాట విని కార్యాలయాలను పరిశుభ్రంగా చేయటంలో సహకరించినందుకు వారికి ఆయా శాఖల అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

### శ్రీ సిద్దేశ్వర రథోత్సవానికి

# ముమ్మర ఏర్పాట్లు పూర్తి

**మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్,చలువాది రంగమ్మ ,పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్**

**హొళగుంద ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని స్థానిక ప్రజలకు కొంగుబంగారంగా ఉండి కొండ గుహల్లో వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ




వేడుకలను పురస్కరించుకొని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ మరియు పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ గౌడ్లు ముమ్మరంగా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామంలోని ఆయా కాలనీలలో పారిశుద్ధ్య పనులతో పాటు డ్రైనేజీలను శుభ్రపరచడం ఇలాంటి పనులను దగ్గరుండి మరి పరిశీలిస్తూ కాలనీలను శుభ్రపరిచారు. అదేవిధంగా స్థానిక ఈ బీసీ కాలనీలో సైతం పారిశుద్ధ్య పనులను చేపట్టి జాతర సందర్భంగా గ్రామానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా తాగు, మరియు వాడుకొనే నీటి కోసం ఆయా కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా నీటి వసతిని సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కొళాయిల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రిపూట విపరీతంగా దోమలు పెరిగిపోవటంతో వాటికోసం దోమల నియంత్రణ పోగ (ఫాగింగ్) చేస్తూ కాలనీలలో పరిశుభ్ర వాతావరణాన్ని కల్పిస్తున్నారు. అలాగే రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీ సిద్దేశ్వర ఆలయం ఆవరణతో పాటు గ్రామంలోని ఆయా వీధులలో, ప్రధాన రహదారి వెంబడి సైతం విద్యుత్ దీపాలను వేయించారు. అంతేకాకుండా జాతరకు ఇతర ప్రాంతాల నుండి సైతం భక్తులుగా వస్తుంటారని వారిని దృష్టిలో ఉంచుకొని ఆయా మైదాన ప్రాంతాలలో పారిశుద్ధంతోపాటు తదితర ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### ప్రభుత్వ కార్యాలయాలలో

# ఇంకుడు గుంతలు తవ్వించండి

**ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసులు**

**సి బెళగల్ జనవరి 06 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనె నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని ఇంజనీరింగ్



అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నూల్ ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసులు హాజరయ్యారు. శ్రీనివాసులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో అనగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కార్యాలయాలు మొదలగు వాటి దగ్గర ఇంకుడు గుంతలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని మండలం లోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, అంగ న్వాడి కార్యకర్తలకు తెలియజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈ గోనే నాయక్, మండలంలోని వివిధ సచివాలయాల ఇంజనీర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

### తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై

# అవగాహన కల్పించండి

**గార్బేజ్ బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రత్యేక దృష్టి పెట్టండి**

**సీసీ కెమెరాల నిఘాతో పర్యవేక్షించండి :జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛతహే సేవ లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పెడన మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న శానిటేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ గోపాలరావు తో కలిసి ఉదయాన్నే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తడి పొడి చెత్త వేరు చేసే ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తరచూ రహదారులపై చెత్తను కుప్పలుగా వేసే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆయా





చెత్తకుప్పలను తొలగించి ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచడంతోపాటు అవసరమైతే సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఉంచాలన్నారు. శుభ్రం చేసినప్పటికీ అదే ప్రాంతంలో తిరిగి చెత్త వేయడంపై తగిన కారణాలను పరిశీలించుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి తడి పొడి చెత్త పై అవగాహన లేకపోవడం, మున్సిపల్ అధికారులు సరైన అవగాహన కల్పించకపోవడం కారణం కావచ్చు అన్నారు. ఎక్కడపడితే అక్కడ విచక్షణారహితంగా డ్రైనేజీలలోను, రహదారులపైన చెత్తను వేసే వారికి శానిటేషన్ సిబ్బంది అవగాహన కల్పించాలని, అయినప్పటికీ వారిలో ఎటువంటి మార్పు లేకపోయినట్లు గుర్తిస్తే చర్యలు తీసుకునేందుకు కూడా వెనుకాడేది లేదనే భయం వారిలో కల్పించాలన్నారు. మనిషి ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు వీలు కల్పించే స్వచ్ఛత ప్రాధాన్యాన్ని వారికి వివరించాలన్నారు. మనం నివసించే పరిసరాల పరిశుభ్రత లాగే మన పట్టణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుకుందామనే భావన వారిలో కల్పించాలని మున్సిపల్ అధికారులు సిబ్బందిని కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశించారు.

# గోరంట్ల బీజేపీ మండల కమిటీ సమావేశం



**గోరంట్ల ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ నాయకత్వంలో మండల కమిటీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు, అలాగే పలు విషయాలపై సీనియర్ నాయకులు చర్చించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ రెడ్డి, గంగంపల్లి గంగాధర్, వెంకటాచలం,నాగరాజ్ యాదవ్, వడల చంద్ర రెడ్డి, భజంత్రీ శంకర, వానవోలు బాలు,లక్ష్మీ నరసరసు, ముంతాజ్ అమ్మ, లక్ష్మీదేవి, నరసింహులు, కురు ఆంజనేయులు, లక్ష్మిరెడ్డి, కేకే జగన్, కచర్ల హరీష్, అశోక్, కమ్మవారిపల్లి నగేష్, నరేష్, కొత్తిమీర వెంకటేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బంద్ విరమించిన లారీ యూనియన్ అసోసియేషన్ సభ్యులు

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** డీప్ వాటర్ పోర్ట్ వారి నిరంకుశ వైఖరిని నిరసిస్తూ లారీ ఓనర్స్ అసోసియేషన్ కాకినాడ వారు బంద్ ప్రకటించి జిల్లా ఎస్పీ కలెక్టర్ కి వినతిపత్రం 2000 మంది లారీ ఓనర్స్, డ్రైవర్స్ ర్యాలీగా వెళ్లి ఇవ్వడం జరిగింది. జిల్లా లోని 29 అసోసియేషన్ ల ప్రతినిధులు వచ్చి సంగిభావం ప్రకటించిరి జట్లు సంగం,హెచ్ ఎం ఎస్ వారు మినీ వేన్స్, ట్రాలీ,టిప్పర్స్, మిషన్ ఆపరేటర్స్, కార్మికుల సంఘాలు అన్ని అసోసియేషన్ ల వారు బందులో పాల్గొని సంగీభావం తెలిపి బంద్ లో పాల్గొనడం అయ్యింది మన పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) చొరవతో ఎడిబుల్ ఆయిల్ కంపెనీస్ వారితో జాయింట్ సమావేశం ఏర్పాటు చేసి ఉభయుల మధ్య సమస్యలు సానుకూలంగా పరిష్కరించి ఒప్పందం కుదర్చడమైనది తదుపరి రేపు డీప్ వాటర్ పోర్ట్ వారి యాజమాన్యం తో కూడా జాయింట్ మీటింగ్ వేసి ఈ సమస్యను కూడా శానుకూలంగా పరిస్కారం ఏర్పాటు అవుతుందని ఆశిస్తున్నానని కొకనాడ ఛాంబర్ అఫ్ కామర్స్



హాల్ లో ఛాంబర్ చైర్మన్ రఘు పాల్గొనగ సభ్యులందరికి జరిగిన విషయాలు తెలియజేసి ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తూ శాసనసభ్యులు కొండబాబు కు తెలియగా లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులందరు కరతాల ధ్వనులతో సమస్యను సానుకూలంగా పరిష్కారం చేసిన కొండబాబు కి ధన్యవాదములు తెలుపుతూ లారీల సమ్మెను విరమిస్తామంటూ ప్రకటించడం అయినది. అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస రావు, కార్యదర్శి అల్లం రాజు, కోశాధికారి గణేషుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు అడిగర్ల గంగబాబు, కే. అర్జున్ రాజు, చ. సత్య నారాయణ, జాయింట్ సెక్రటరీ లు ఉదా శ్రీను, వై సత్తిబాబు, కే. సతీష్ తదితర కార్యనిర్వాహక, కార్యవర్గ సభ్యులు, లారీ యజమానులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### హత్యయత్నం కేసులో...
# నిందితులకు రిమాండ్



చాగల్లు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : కొవ్వూరుకి చెందిన కర్ర అవినాష్ కుమార్ పై చాగల్లు గ్రామానికి చెందిన కోతాడ నాగ శివసాయి కుమార్, తోర్లపాటి దుర్గాప్రసాద్ లు అవినాష్ కుమార్ పై చాగల్లు వెంకట కృష్ణ థియేటర్ వద్ద దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి హత్యా ప్రయత్నం చేసారు ఫిర్యాదుపై చాగల్లు హెచ్ సి పి శ్రీనివాసరావు కేసు నమోదు చేసారు ముద్దాయిలను బుధవారం నిడదవోలు కోర్టు నందు హాజరు పరచగా, కోర్టు ముద్దాయిలు ఇద్దరికీ 14 రోజులు రిమైండ్ విధించినట్లు తెలిపారు.

### ఘనంగా కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల
# వార్షికోత్సవ వేడుకలు

నెల్లూరు ఫిబ్రవరి 6 సూర్య న్యూస్ నెల్లూరు అనిల్ గార్డెన్స్ లో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల (జూనియర్స్ ) యాన్యువల్ డే సెలబ్రేషన్స్ కృష్ణ చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు మరియు చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి, విద్యా సంస్థల డైరెక్టర్ రాజా ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ విజయ భాస్కరరావు, మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అకాడమిక్ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు అతిథులు మొమెంటోలు అందజేసి సత్కరించారు. తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు. వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్ విజయ భాస్కరరావు, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ,విచ్చేయడం ఎంతో సంతోషకరమని విద్యాసంస్థల ఫౌండర్ మరియు చైర్మన్ డాక్టర్ ఆర్ వి కృష్ణారెడ్డి తెలిపారు. కృష్ణ చైతన్య విద్యాసంస్థల దినాభివృద్ధికి విక్రమ సింహపురి యూనివర్సిటీ.. అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. అతిథులు అందించిన విలువైన.. సూచనలు చేశారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.. విద్యార్థుల దాన్సులు ఎంతగానో ఆకట్టించాయి. ఈ సందర్భంగా వి ఎస్ యూ వైస్ ఛాన్స్ లర్ విజయ భాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యువత లక్ష్యాన్ని.. నిర్దేశించుకుని జీవితంలో ముందడుగు వేయాలన్నారు. లక్ష్యసాధన దిశగా ముందు అడుగు వేసేవారు. ప్రణాళిక బద్ధంగా విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో విక్రమసింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఫార్మసీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ..ఎంతోమంది మహనీయులు..పుట్టిన జిల్లా నెల్లూరు జిల్లా అని పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా అమరజీవి పొట్టి శ్రీరాములు, తిక్కన సోమయాజులు, నడయాడిన నేల అని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు పొట్టి శ్రీరాములు త్యాగాలను గుర్తించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి వృత్తుల్లో, దేశానికి సేవ చేస్తూ ప్రజలందరికీ స్ఫూర్తినిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు. ఇతను నా బిడ్డ అని చెప్పుకునే విధంగా ఎదగడం మనం చదువుకున్న పాఠశాల లేదా కళాశాలకు మనం అతిథిగా వెళ్లడం. మన.. సంతకాన్ని ఆటోగ్రాఫ్ గా ఇతరులు తీసుకునేలా ఎదగడం.. ఈ మూడు లక్ష్యాలుగా విద్యార్థులు నిర్దేశించుకున్నట్లయితే వారు జీవితంలో తప్పక విజయం సాధిస్తారని తెలిపారు. విద్యార్థులు. సోషల్ మీడియాను అవసరం ఉన్నంత మేరకే వినియోగించుకుంటూ పుస్తక పట్టణాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం తనకు స్ఫూర్తినిచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మహనీయుల చరిత్ర తెలుసుకొని వారి అడుగుజాడల్లో.. నడవాలన్నారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. తమ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు. సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ,వి ఎస్ యు వైస్ ఛాన్స్ లర్ విజయభాస్కర్ రావు విచ్చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు అతిథులు ఇచ్చిన సందేశం. ఎంతో విలువైనదని పేర్కొన్నారు. విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగేందుకు వారిచ్చిన స్ఫూర్తి ఎనలేనిదన్నారు. లక్ష్మీనారాయణ నిజాయితీ గల అధికారిగా పేరు పొంది ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఎంత ఎదిగిన ఒదిగుండాలన్న.. భావన. లక్ష్మీనారాయణ ని చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాయసం రమేష్, ఏ ఒ హరి , చిరంజీవి సుధారాణి , మరియు అన్ని క్యాంపస్ ల ప్రిన్సిపల్స్, మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# మండలంలో సర్వసభ సమావేశం

కొతాళం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : మండల పరిషత్ సర్వసభ్య సమావేశం కొతాళం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరము నందు, గౌరవ మండల అధ్యక్షులు ఎస్.కె అమరేష్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగినది.



ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు వైద్యము %డ% ఆరోగ్య శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, పశు సంవర్ధక శాఖ, రెవెన్యూ శాఖ, వ్యవసాయ శాఖ, తుంగభద్ర ప్రాజెక్ట్ ఎల్ ఎల్ సి శాఖ, ఎపిఎస్ పి డి ఎల్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా %డ% శానిటేషన్ శాఖ , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరియు తదితర శాఖలపై తాజా ప్రగతి నివేదికలను చదివి వినిపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు - 1 %డ% 2 రామలింగయ్య స్వామి, లిఖిత, మండల కో ఆప్టెడ్ సభ్యులు మహబూబ్ సాహెబ్, ఎంపిటిసి సభ్యులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీడీవో సుబ్బరాజు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు డాక్టర్ కిరణ్, ఫరీద్ ఖాన్, డాక్టర్ జగదీష్ బాబు, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అరుణకుమారి, టి బి పి ఎల్ ఎల్ సి అసిస్టెంట్ ఇంజనీర్ ఈశ్వర్, నరసప్ప, నాగ మల్లయ్య , కార్యాలయపు పరిపాలన అధికారి సత్యప్ప, రెవెన్యూ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ రామయ్య మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# లీజు గడువు ముగిసినా శిల్పా సహకార,శిల్పా మహిళా..!

### బ్యాంక్,నంది రైతు సమాఖ్య కార్యకలాపాలు..!...ఏడాది గడుస్తున్నా ఖాళీ చేయించని అధికారులు..!

**తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి బాడుగకు తీసుకున్నారు...రైతులకు,ప్రభుత్వానికి భారీగా నష్టం కల్గించి...నూనె పల్లె మార్కెట్ యార్డు కొట్టేయడానికి కన్నేసిన నాయకులు**

**స్థలం మాదంటూ హైకోర్టులో రిట్ పిటిషన్...మంత్రులు,ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతా: మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి**

నంద్యాల టౌన్ ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : ప్రభుత్వం రైతులకోసం ఏర్పాటుచేసిన వ్యవసాయ కమిటీకి చెందిన



దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి కారు చౌకగా దుకాణాలు దక్కించుకుని గడువు ముగిసినా వ్యాపారాలు సాగిస్తున్నారని మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. టెక్కే వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కల్పనా కుమారిని కలిశారు. ఈ సందర్భంగా మార్కెట్ యాడ్ డైరెక్టర్ తో మాట్లాడుతూ శిల్పా సహకార,శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సమైక్య గడువు ముగిసినా ఎందుకు ఖాళీ చేయించలేదని ప్రశ్నించారు. దుకాణాలు తీసుకునే సమయంలో తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి తక్కువదరకు తీసుకున్నా డాక్యుమెంట్స్ ఎందుకు పరిశీలించ లేదన్నారు. ప్రస్తుతం 30.6.2024 లో గడువు ముగిసినా ఖాళీచేయించలేదన్నారు. ప్రభుత్వానికి, రైతులకు నష్టం కల్గించినా పట్టించుకోకపోవడం విశేషమన్నారు. మార్కెట్లో చిన్న దుకాణం బాడుగకు తీసుకున్నా 10 వేలు పైనే ఉండగా, వీరికి ఒక్కొక్క దుకాణం 2 వేలకే ఇచ్చి భారీ నష్టం కల్గించారని అన్నారు. గడువు ముగిసినా ఇప్పటివరకు ఎందుకు ఖాళీ చేయించలేదు, కనీసం నోటీసులైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. అన్నిటికీ సమాధానం ఒకటే అని పిర్యాదు ఇవ్వండి చర్యలు తీసుకుంటాం అనేసమాధానం రావడం గమనార్హం. సామాన్యులకు ఒక న్యాయం ఉన్నవారికి ఒక

న్యాయం అని తెలుస్తోంది. అనంతరం మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నంద్యాలలో మార్కెట్



యార్డు ను 1970 లో స్థాపించారని అన్నారు. నూనె పల్లిలో 1969 లో స్థాపించి అక్కడ కార్యాలయాలు, గౌడౌన్స్ కట్టించారన్నారు. మార్కెట్ యార్డు కు సంబంధించి 1975 నుంచి ఎందరో ప్రముఖులు చైర్మన్లు గా పనిచేసారన్నారు. కొన్నేళ్ల క్రితం శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సమైక్య ను ఏర్పాటు చేసేందుకు మార్కెట్ యార్డ్ కు సంబంధించిన 20 దుకాణాలు తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి తక్కువధరకు లీజుకు తీసుకున్నారని ఆరోపించారు. లీజు సమయంలో డాక్యుమెంట్స్ సరిగా పరిశీలించకుండా లీజుకు ఇవ్వారని, వాటికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని మీడియా కు చూపించారు. అటు ప్రభుత్వానికి, ఇటు రైతులకు నష్టం కల్గించారని అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వ్యాపారాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ దుకాణం బాడుగకు తీసుకున్నా 10 వేలు తక్కువ లేదన్నారు. దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి 20 దుకాణాలకు నెలకు 40 వేలు ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిభందనలు మేరకు లీజు గడువు ముగిసిన తర్వాత ఖాళీ చేయకుండా ఎదిగిగా వ్యాపారాలు చేస్తున్నారని అన్నారు. గడువు ముగిసినా అధికారులు ఎందుకు ఖాళీ చేయించలేకపోతున్నారో అర్థం కాని పరిస్థితి అన్నారు. లీజు

డాక్యుమెంట్స్ లో ఆ దుకాణాల్లో ఎలాంటి సమావేశాలు నిర్వహించకూడదని ఉన్నా నిభందనలు విరుద్ధంగా శిల్పా



మహిళా బ్యాంక్ లో సమావేశాలు నిర్వహిస్తున్నా అధికారులు మౌనంగా ఉన్నారని ఆరోపించారు. నంది రైతు సమాఖ్య కు సంబంధించిన డాక్యుమెంట్ ఎం.వి.కృష్ణా రెడ్డి పేరుతో స్టాంప్ తీసుకొని బి.రెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయని అన్నారు. శిల్పా సహకార సైతం బి.రెడ్డి పేరుతో సంతకాలు ఉన్నాయని ఆధారాలతో సహా చూపించారు. గతంలో వారికి అనుకూలమైన చైర్మన్ తో ఉత్తర్వులు పొంది తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి లీజు పొందరన్నారు. నూనె పల్లె మార్కెట్ యార్డ్ ప్రభుత్వ స్థలం అని అందరికీ తెలిసిన విషయమే అన్నారు. నూనె పల్లె మార్కెట్ యార్డు స్థలం ను కొట్టేయడానికి తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఈ స్థలం మాదే అంటూ హైకోర్టు లో రిట్ పిటిషన్ వేసిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వ స్థలాలు, ఆస్తులను కొట్టేయాలని చూస్తున్నా అధికారులు మౌనంగా ఉండడం దారుణమని అన్నారు. శిల్పా సహకార, శిల్పా మహిళా బ్యాంక్, నంది రైతు సమాఖ్య ను ఖాళీ చేయించకుంటే చట్ట ప్రకారంగా వెళతానని అన్నారు. మహాశివరాత్రికి శ్రీశైలం కు వస్తున్న మంత్రులు ఎన్.ఎం.డి.ఫరూఖ్, అచ్చం నాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళతానని అన్నారు.

# కష్టపడడమే విజయానికి దారి..

### జోడాల దంపతులు

కొవ్వూరు/తాళ్ళపూడి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : మండలంలోని కుమారదేవం గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పదో



తరగతి మరియు ఇంటర్మీడియట్ అభ్యసిస్తున్న 240 మంది విద్యార్థినులకు అల్పాహారం మరియు పెన్నులు, బిస్కెట్స్ అందించడం జరిగినది అని జోడాల వెంకట్ మరియు రమాదేవి దంపతులు అన్నారు రానున్న పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలని రెసిడెన్షియల్ స్కూల్ యొక్క ఔన్నత్యాన్ని చాటాలని జోడాల వెంకట్ అన్నారు. ప్రిన్సిపల్ సుజాత మాట్లాడుతూ ఇదే స్కూల్ వ్యవస్థలో చదివి గోదల దంపతులిద్దరూ ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినందున వీరిని ఆదర్శంగా తీసుకొని పరీక్షల్లో పాస్ అవడమే కాకుండా మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రులు గౌరవాన్ని నిలబెట్టాలని కోరారు. అనేక సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేకత సంపాదించుకున్న జడల దంపతుల యొక్క సేవలు శిరస్సవహణీయమని ప్రతి స్కూలుకి వారు అందించే సేవలు వెలకట్టలేనివి అని ప్రిన్సిపల్ సుజాత కొనియాడారు. విద్యార్థులతో జోడాల వెంకట్ రమాదేవి దంపతులు తమ చదువుకున్న విధానం ఉద్యోగం సంపాదించిన తీరు అన్నిటిని వివరించి తల్లిదండ్రులను వదిలి స్కూల్లో చదువుతూ మంచి మార్గంలో నడవాలి అని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు చెప్పిన అన్ని విషయాలను తూచ తప్పకుండా పాటిస్తూ విజయం పొందాలని అన్నారు. మునుపటి ఏడాది 10 వ తరగతి లో అత్యధిక మార్కులు పొందిన ఇద్దరు విద్యార్థినులకు 1000 రూపాయల క్యాష్ ప్రైజ్ జోడా ల దంపతులు అందించారు ఈ కార్యక్రమంలో టీచర్ ఆశలత, ఫిజికల్ డైరెక్టర్, కాలేజీ సిబ్బంది, 240 మంది విద్యార్థులు పాల్గొన్నారు .

# మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

శ్రీశైలం(దేవస్థానం) ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : ఫిబ్రవరి 19 నుండి మార్చి 1 వరకు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా





వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి. ఈ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా గురువారం రోజున మధ్యాహ్నం కార్యనిర్వహణాధికారి దేవస్థాన రక్షిత మంచినీటి సరఫరాను, నిర్మాణంలో ఉన్న మినీ కల్యాణకట్ట, పలు పార్కింగ్ ప్రదేశాలు, గణేశ సదన్ ఎదురుగా గల సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, సి.ఆర్.ఓ వద్దగల పార్కింగ్ ప్రదేశం మొదలైనవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ రక్షిత మంచినీటి సరఫరా పట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. శుద్ధజలాన్ని అందించే విషయమై పూర్తి శాస్త్రీయ ప్రమాణాలను పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి క్లోరినేషన్ ప్రక్రియపై శ్రద్ధ వహించాలన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా మంచి నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా మంచినీటి సరఫరా ఉండాలన్నారు. ముఖ్యంగా నీటికాలుష్యం వలన ఏర్పడే రోగాలను నివారించేందుకు మంచినీటిని శుభ్రపరిచే విధానంలో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాలలో గల మంచినీటి ట్యాంకుల నిర్వహణ పట్ల కూడా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నీటి ట్యాంకులనుఎప్పటికప్పుడుశుభ్రపరుస్తుండాలన్నారు. అనంతరం గణేశసదనం ఎదురుగా నిర్మించబడుతున్న మినీ కల్యాణకట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులలోగా మినీ కల్యాణకట్ట నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఆ తరువాత సెంట్రల్ పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. పార్కింగ్ ప్రదేశం వద్ద మంచినీటి సరఫరా ఉండాలన్నారు. అదేవిధంగా తగినంత లైటింగ్ ఏర్పాట్లు ఉండాలన్నారు. ఆ తరువాత సి.ఆర్.ఓ ప్రక్కగల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఈ పార్కింగ్ లో లడ్డూ ప్రసాదాల విక్రయం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పలుచోట్ల ప్రసాదాల విక్రయకేంద్రాలను ఏర్పాట్లు చేయడం వలన భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి. మురళీ బాలకృష్ణ, ఎం. నరసింహారెడ్డి, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి. చంద్రశేఖరశాస్త్రి, సహాయ ఇంజనీర్లు వి. రాజేశ్వర రావు తదితరులు ఉన్నారు.

### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా
# ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి ఆహ్వానం

గుంతకల్లు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ : నియోజకవర్గ పరిధిలోని కసాపురం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో 5 రోజులు 09-02-2025 నుండి 28-02-2025 వరకు జరుగు ప్రథమవార్షికోత్సవ బ్రహ్మోత్సవాలకు గుంతకల్లు నియో జకవర్గం ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరామ్ ని కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వాన పత్రికను ఆలయ వ్యవస్థాపకులు తలారి పరుశురాముడు ఆలయ అర్చకులు ట్రస్ట్ కమిటీ సభ్యులు వెళ్లి ఆహ్వానించడం జరిగింది. అనంతరం గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ దేవస్థానం చాలా అద్భుతంగా ఉంటుంటూ దేవస్థానం అభివృద్ధి గురించి అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్తను అడిగి తెలుసుకున్నారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో దేవస్థానం ఎంతో అభివృద్ధి చెందుతుందని అలాగే ఆలయ అభివృద్ధిలో

మా వంతు సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం పరశురాముడు మాట్లాడుతూ 5 రోజులు జరుగు ఈ





వార్షికోత్సవంలో 12.2.25 బుధవారం పౌర్ణమి రోజున శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి మహా సుదర్శన యాగం ఉదయం 9 గంటల నుండి ప్రారంభం సా.4 గం కు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం 5:30 నిమిషాల గరుడ వాహన సేవలో స్వామి అమ్మవార్ల గ్రామోత్సవ ఊరేగింపు ఉంటుందని తెలియజేయడం జరిగినది. బెల్దోనా రామ్నాథ్ శాస్త్రి వారి కుటుంబ సభ్యులను స్వామి ఆహ్వానించడం

జరిగినది. అనంతరం స్వామి కుమారుడు అమర్నాథ్ శాస్త్రి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం మహాక్షేత్రం అవుతుందని ఆలయ మహత్యం అలా ఉందని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీ ఈ వారికి ఆహ్వానం ఇవ్వడం జరిగింది. అల్లా బకాష్ స్వామి కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించడం స్వామి మాట్లాడుతూ ఇలాంటి దైవ పుణ్య కార్యాలు చేయాలంటే ఆ దేవుడి కృప ఉంటేనే జరగతాయని ఇలాంటి ఆలయ అన్న ప్రస్థానంతా కార్యక్రమాలు ఒకరితో జరిగేటివి కావు అందరూ భాగస్వామ్యమై అందరూ ఒక్కటై ధన ధాన్య రూపేనో అందరూ వారివారి సహకారం అందించాలని అప్పుడే ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ స్వామి, ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు శంకర్ సుదర్శన్, ఓం శాంతి ప్రసాద్ ,ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 07 ఫిబ్రవరి, 2025

## శ్రీ నవ లక్ష్మి నరసింహ హోమ పూజలు

**గుత్తి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మండలంలోని కరటికొండ గ్రామంలో నూతన శ్రీ నవ లక్ష్మీ నరసింహ పూజలు మొదలైనవి మొదటి రోజుగా గురువారం ఉదయం 8:10 నుండి 9:20 నిమిషములు 9 మంది జంటలతో పండితులు పూజా మొదలుకొని శ్రీ గణపతి పూజ స్వస్తి వచనం పుణ్యాహవచనం గోపూజ పంచగవ్య ప్రాసన కంకణ ధారణ కలశ స్థాపన అఖండ దీప స్థాపన యాగశాల ప్రవేశము యంత్రాభి షేకం జపములు పారాయణములు మహా మంగళహారతి జరిగాయి.అన్నదాన కార్యక్రమములు రాత్రి గజ్జల పూజ పలకల కోలన్న కార్యక్రమములు జరిగాయి ఆలయ కమిటీ సభ్యులు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శనివారం రోజు జరుగుతుంది.ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల ప్రజలు అందరూ ఆహ్వానితులే అందరూ కలిసి జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కరిడి కొండ గ్రామ ప్రజలు తెలియజేశారు.



## ఆలయ భూముల్లో... అక్రమ కట్టడాల నిర్మాణం..!

**ఆక్రమణలపై కొరడా శివాలయం ఆస్తులు ఎక్కడున్నా వదలను దేవస్థానం**

**వంశపారంపర్య ధర్మకర్త, చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్**

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** నందిగామలో గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం ఆస్తులు చాలా వరకు అన్యాక్రాంతమయ్యాయని వాటిని వెలికి తీసి ప్రభుత్వ, పోలీసు, రెవెన్యూ, స్థానిక ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సహకారంతో దేవాలయ ఆస్తుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నానని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కుమార్ అన్నారు,దేవస్థానం ఆస్తులు, భూములు చాలావరకు ఆక్రమణదారులు భూములు ఆక్రమించుకొని పక్కా భవనాలు, షాపులు నిర్మాణం చేశారని, కొన్ని స్థలాలు చేతులు మారాయని వాటన్నిటిని సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ వారి సహకారంతో ఖాళీ చేయిస్తానన్నారు,అలాగే సర్వేనెంబర్ 822లో 5 ఎకరాల 48 సెంట్ల దేవస్థానం భూముల్లో అక్రమంగా పక్కా భవనాలు నిర్మించేసారని ఆ పక్కన స్థలాలు కూడా ఆక్రమణకు గురవుతున్న దృష్ట్యా వాటిని దేవస్థానం పరిరక్షిస్తుందన్నారు. అలాగే చందాపురం రోడ్డులో కూడా చాలామంది ఆక్రమణదారులు ఆక్రమణ చేయాలని చూస్తున్నారని అవి అన్యాకాంతం కాకుండా దేవస్థానం కు చెందేలా చూస్తున్నామన్నారు, దేవాలయాల పాలకవర్గాలు ఆలయాలు అభివృద్ధి కోసం పాటుపడాలి గాని ఆలయాల ఆస్తుల్ని కబ్జా చేసే విధంగా ఉండకూడదు అన్నారు.దేవస్థానానికి చెందిన సెంటు భూమి కూడా వదిలే ప్రసక్తి లేదని ఆ విధంగా వచ్చిన సొమ్ము ఎవరికీ కలిసి రాదని ఆ పరమశివుడి శాపం తగులుతుందన్నారు.దేవస్థాన ఆస్తుల పరిరక్షణలో తనకు కార్యనిర్వహణాధికారి బి. గంగాధర్ ,రెవెన్యూ ,పోలీస్, ఎండోమెంట్, మీడియా శాఖలు, స్థానిక శాసనసభ్యులు, ఎంపీల సహకారం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు



## పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు అభినందనలు


**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు గ్రహీత నివాసంలో గురువారం వీహెచ్పీఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ గురజాల రామమోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురజాల రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధినేత మందకృష్ణ మాదిగను ప్రజా వ్యవహారాల విభాగంలో పద్మశ్రీ అవార్డు ఇవ్వడం సంతోష కరమని పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం, ఎమ్మార్పీఎస్ సంస్థను స్థాపించి సామాజిక న్యాయం కోసం, ఉద్యమాన్ని నాయకత్వం వహించారు. గత మూడు దశాబ్దాలుగా మేము చేస్తున్న పోరాటానికి దక్కిన గౌరవం అని తెలిపారు. మమ్మల్ని గుర్తించి ఈ అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు గురజాల రామ్మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## సంత్ శ్రీ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయండి

**గోరంట్ల మండలం జడ్పీటీసి పాలే జయరాం నాయక్ పిలుపు**

**గోరంట్ల ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి బంజారాలో పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు, గోరంట్ల మండలం జడ్పీటిసి పాలే జయరాం నాయక్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 13,14,15 , తేదీలలో మూడు రోజులపాటు బంజారాల కాశీ సేవా గడ్ లో జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను తరలిరావాలని బంజారాల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని బంజారా చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సేవా గడ్ కు బంజారా అతిరథ మహానుభావులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని అఖిలభారత బంజారా సేవా సంఘం ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు, గోరంట్ల మండల జడ్పీటిసి పాలే జయరాం నాయక్ పిలుపునిచ్చారు.



## ఘనంగా అబ్దుల్ గఫార్ ఖాన్ జయంతి

**హిందూపురంఫిబ్రవరి 06సూర్య న్యూస్** స్థానిక మండల పరిధిలోని లింకం పల్లి రోడ్డు లో ఉన్న అబ్దుల్ గఫార్ ఖాన్ ఉర్దూ పాఠశాల యందు గురువారం ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి గంగప్ప మాట్లాడుతూ అబ్దుల్ గఫార్ ఖాన్ మహాత్మాగాంధీతొ సమానము అని ఆయనను సరిహద్దు గాంధీ అంటారని హిందూ ముస్లింల సమైక్యతకు జీవితాంతం పోరాడారని అందుకే అతనికి 1987లో భారతరత్న ఇచ్చారని హిందూ ముస్లింలు ఐక్యతతో ఉండాలని కోరారు. సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థుల కు చైర్ పర్సన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లొ మునిసిపల్ చైర్మన్ రమేష్,మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు, నాయకులు డైమండ్ బాబా, అజ్మత్,ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సబియాబాను తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**హెల్మెట్ ధరించి ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 06సూర్య న్యూస్ :**








ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, ప్రమాదాల నుండి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పిలుపునిచ్చారు.గురువారం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించేందుకు కొండారెడ్డి బురుజు నుండి ఏర్పాటు చేసిన ద్విచక్ర వాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ కొండారెడ్డి బురుజు నుండి సి.క్యాంపు వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని, హెల్మెట్ ధరించి మోటార్ సైకిల్ మీద ప్రయాణించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.. మన రక్షణ మనకు ఎంతో ముఖ్యమన్నారు.. మనం సక్రమంగా వెళ్తున్నా, ఒక్కోసారి అవతలి వ్యక్తి ర్యాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయన్నారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలై చనిపోవడం జరుగుతోందన్నారు. అందువల్ల ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు..డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. రవాణా శాఖ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేయడం జరుగుతోందని, అలాగే ఆర్టీసీ సిబ్బంది కూడా డ్యూటీ కి వెళ్లే ముందు ఫిట్ గా ఉన్నారా లేదా అని పరీక్షించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. రహదారుల్లో ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంతున్నా మన్నారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, నేషనల్ హై వేస్, ఆర్ అండ్ బీ శాఖల ఆధ్వర్యంలో స్పీడ్ బ్రేకర్స్, సోలార్ బ్లింకర్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం జరుగుతోంద న్నారు.. ప్రమాదాల నివారణకు వాహనాలు నెమ్మదిగా నడపాలని ఈ సందర్భంగా కలెక్టర్ వాహనదారులకు సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నో పార్కింగ్ జోన్ లో వాహనాలను పార్కింగ్ చేయకూడదన్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని, ప్రజలు తగిన సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిటిసి శాంత కుమారి, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్టీవో, ఎపిఎస్పి, సివిల్, ఎఆర్, స్పెషల్ పార్టీ, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఇమామ్,మౌజన్ల గౌరవ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** స్థానిక పట్టణం సైదా గారి వీధి లో మన ప్రజా సేవా సమితి కార్యాలయం నందు గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు ఎమ్మెల్సీ ఎస్ఎండి షరీఫ్ గకి ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, రాయలసీమ ఇన్చార్జి ఎండీ ,అయూబ్ ఖాన్ కలిసి వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ గత సంవత్సరం డిసెంబర్ లో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇమామ్,మౌజన్ల గౌరవ వేతనాలు ఇమామ్ కు 10,000 రు,మౌజన కు 5,000 రూపాయలు ఇవ్వడానికి ఏట 90 కోట్లు ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటన చేశారు ప్రకటన తర్వాత మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ 2024 ఏప్రిల్ నెల నుండి ఇమామ్, మౌజన్ల జీతాలు ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేశారు ఉత్తర్వులు జారీ చేసి నేటికి రెండు నెలలు అయినా ఇప్పటి వరకు బ్యాంకులో నిధులు జమ చేయలేదు పది నెలల నుండి జీతాలు అందకపోతే వారు కుటుంబాలను ఎలా పోషించగలరు మరియు మార్చి ఒకటో తేదీ నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతుంది రంజాన్ లో సామాగ్రి వస్తువులు తెచ్చు కోవడానికి వీలవుతుంది లేని పక్షంలో పస్తులు ఉండవలసి వస్తుంది కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇమామ్ మౌజన్ల జీతాలు వెంటనే విడుదల చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని మూవ్ మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కోరుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, కార్యదర్శి రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం,సభ్యులు ముక్తార్,అల్లా బకాష్,హనీఫ్, ఎంపీజే సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు చర్యలు

**రైతులు సూచించిన సమస్యల పరిష్కారానికి కృషి**

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పక్కాగా ఏర్పాట్లు- జాయింట్ కలెక్టర్ కె కార్తీక్**

**నెల్లూరు ఫిబ్రవరి 06సూర్య న్యూస్ :** జిల్లాలో వరి పంట కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రతి రైతుకు కూడా మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్ చెప్పారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై రైతు సంఘాల నాయకులు, రైతులతో జేసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు పలు సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని విన్నవించారు. ప్రధానంగా రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కల్పించాలని, రైతుసేవా కేంద్రాల్లోనే తేమ శాతం నిర్ధారించి, ఆ ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునేలా చూడాలని, లోడిరగ్ సమయంలో ఎక్కువసేపు వేచి వుండకుండా చూడాలని కోరారు. ధాన్యం డబ్బులను కూడా ప్రభుత్వం ఆలస్యం లేకుండా వెంటనే చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వం హమాలీ, రవాణా ఖర్చులను రైతులకు చెల్లించలేదని, వెంటనే ఆ డబ్బులు చెల్లించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మిల్లర్లు, దళారులు ధాన్యం ధరలు తగ్గించి కొనుగోలు చేసే చర్యలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. కోతల సమయంలో గన్నీ బ్యాగులు అందుబాటులో వుంచాలని విన్నవించారు. ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు మొబైల్ డయ్యర్లను సమకూరిస్తే రైతుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సూచించిన అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడ్తామన్నారు. ప్రతి గింజను కూడా మద్దతు ధర కంటే తక్కువ కాకుండా కొనుగోలు చేయించడమే లక్ష్యంగా అధికారయంత్రాంగం పనిచేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించి ధాన్యం ధరలను పర్యవేక్షిస్తారన్నారు. వ్యవసాయశాఖ, పౌర సరఫరాలశాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని చర్యలు చేపట్టామన్నారు. తేమ శాతాన్ని కూడా రైతు సేవా కేంద్రాల్లోనే నిర్ధారించి మిల్లర్లు కొనుగోలు చేసేలా చూస్తామన్నారు. గన్నీ బ్యాగులు సరిపడ అందుబాటులో ఉంచుతామన్నారు. జిల్లాలో ఏ ఒక్క రైతు కూడా నష్టపోకుండా మద్దతు ధరకే ధాన్యం అమ్ముకునేలా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, సివిల్ సప్లయిస్ డిఎం లక్ష్మీనరసింహారావు, రైతు సంఘ నాయకులు కోటిరెడ్డి, మల్లారెడ్డి, రాధాకృష్ణమనాయుడు, శ్రీనివాసులు, వెంకటరమణయ్య, వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.







# దుఃఖంలో రియాల్టర్స్..!


**ఒకరిపై ఒకరు ఆరోపణలు...రియాల్టర్ల కథ ఢిల్లీలోని వేమిరెడ్డి వద్దకు చేరిక..!**

**కాపాడాలంటూ వేమిరెడ్డి,నారాయణ తో ఓ ప్రముఖ రియాల్టర్ మంతనాలు..!**

**రోడెక్కనున్న ప్లాట్లు కొన్న బాధితులు ...ప్రముఖ రియాల్టర్ల గృహాలను ముట్టడిస్తామంటూ బాధితులు హెచ్చరిక...?**

**నెల్లూరు బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** జిల్లాలోని కావలి పట్టణంలోని ఇటీవల అక్రమ లే అవుట్ ల పై జరుగుతున్న రగడకు క్రమంగా కథ కంచికి చేర్చే మార్గాలను వెతుక్కుంటున్నారు ప్రముఖ రియాల్టర్లు.తాము ఒకటి తలిస్తే భగవంతుడు మరొకటి తలిసారు" అన్న రీతిలో తయారయింది కావలి పట్టణంలోని ఆదివారం నిర్వహించిన ప్రముఖ రియాల్టర్ల పత్రిక సమావేశం.పత్రికా సమావేశం నిర్వహించి పట్టుమని ఒకరోజు గడవకముందే అక్రమ లే అవుట్ పై చర్యల ను కూటమి ఎమ్మెల్యే చేపట్టడంతో అయోమయంలో పడ్డారు పట్టణంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారులు..ఈ క్రమంలో రియాల్టీల మధ్య ఘర్షణ వాతావరణం కూడా చోటు చేసుకుందనీ,ఒకరిపై ఒకరు ఆరోపణలు కూడా వినిపించాయి.నువ్వంటే నువ్వంటూ దూషణల పర్వం చోటు చేసుకో లేకపోలేదు.అయితే కావలి పట్టణంలోని తుమ్మల పంట రోడ్డుకి ఆనుకొని ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి సుకుమార్ రెడ్డి లేఔట్ ల పై కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తొలగింపు కార్యక్రమం చేపట్టడంతో అయోమయంలో పడ్డారు మాజీ ఏఎంసీ చైర్మన్ మన్నెమాల..ఈ వ్యవహారం ను తెలుగు దేశం అధిష్టానం దృష్టికి తీసుకు పోవడం లో ఆ పార్టీ పాత నేతలందరూ ఎవరి కృషి వారు చేయడం లో సఫలం అయినట్లే. జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా కావలి లో జరుగుతున్న గందరగోళం పై చంద్రబాబు, చినబాబు లోకేష్ లు తీవ్ర అసంతృప్తి కి గురైనట్లు తెలుస్తోంది. మున్సిపల్ మంత్రి నారాయణ ను ఈ సమస్య పరిష్కారం చేసి పార్టీ ప్రతిష్ట కు ఇబ్బంది లేకుండా చూడాలని కోరిన నేపథ్యంలో కమీషనర్ శ్రావణ్ కుమార్ చర్యలు వేగం చేశారు.






ఇప్పటి వరకు అడ్డు చక్రం వేసిన స్థానిక యమ్ యల్ ఎ నిస్సహాయంగా చూస్తూ ఉండి పోవాల్సి వచ్చిందట.సుకుమార్ రెడ్డీ తనను తాను కాపాడుకునేందుకు నెల్లూరు జిల్లా కి చెందిన టిడిపి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వద్ద మంతనాలు నిర్వహిస్తున్నట్లు పట్టణంలో చర్చ జరుగుతుంది.. కావలి కథ ఢిల్లీలోని వేమిరెడ్డి వద్దకు చేరడంతో ఒక్కసారిగా పట్టణంలో ఏం జరుగుతుందో అర్థం కాకా గందరగోళ వాతావరణం నెలకొంది..మరోవైపు రోడ్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారు ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు. అవసరమైతే ప్రముఖ రియాల్టర్ల గృహాలను ముట్టడిసా ్తమంటూ బాధితులు హెచ్చరిక చేసినట్టు తెలుస్తుంది ."పుట్టింటోళ్లు తరిమేశారు. కట్టుకున్నాడు వదిలేసారు.."అన్నట్టు తయారైంది కావలి పట్టణంలోని ప్రముఖ రియాల్టర్ల జీవితాలు..పుట్టింటి లాంటి వైసీపీని అడ్డం పెట్టుకొని కోట్లు ఖజానాను కొల్లగొట్టి నేడు అదే పుట్టింటి పై బురదజల్లే కార్యక్రమం చేశారంటూ పట్టణంలో వ్యంగాస్త్రాలు వినిపిస్తున్నాయి. కట్టుకున్న వాడైనా ఆదరిస్తాడా లేదా అంటూ జిల్లా,రాష్ట్ర నాయకులతో మంతనాల పర్వం షురూ చేశారు...ఇప్పటికే వేమి రెడ్డితో కావలి యమ్ యల్ ఎ కి సత్ సంబంధాలు లేని క్రమంలో మున్సిపల్ మంత్రి నారాయణ,వేమి రెడ్డి లు ఈ సమస్య కు పరిష్కారం చూపుతారని సమాచారం.. కావలి రియల్ ఎస్టేట్ వ్యాపారుల జీవితాలు ఏ మలుపు తిరిగానో వేచి చూడాలి.

## జాతీయ స్థాయి పోటీలకు...
# విద్యార్థుల ఎంపిక




విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు సిబ్బంది

**రుద్రవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** ఆదర్శ పాఠశాల విద్యార్థినీలు పి. డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో కడప జిల్లాలో మైదుకూరు లో ఈనెల 3,4 తేదీల్లోజరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీల్లో స్పందన , రాజేశ్వరి, నర్మదా, వర్షిత గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. గురువారం ప్రిన్సిపాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ నెల 11 న మహారాష్ట్ర నాసిక్ లో జరగబోయే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పి. డి శ్రీనివాసులు అన్నారు .ఎంతో కష్ట పడి బాగా కోచింగ్ ఇచ్చిన పి. డి శ్రీనివాసులు నీ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం నీ అభినందించారు.

# జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్




**సి.బెలగల్ ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మండలంలోని ముడుమాల గ్రామ జనసేన కార్యకర్తలు, మరియు కర్నూలు లోని మాసా మసీద్ జనసేన కార్యకర్తలు, కోడుమూరు నియోజకవర్గ జనసేన నాయకులు సంధ్య విక్రమ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా సంధ్యా విక్రమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం జనసేన పార్టీ బలోపేతం చేయడానికి శ్రామికుల్లా, పనిచేద్దామని జిల్లా అధ్యక్షుడు చింతా సురేష్ నేతృత్వంలో పని చేద్దామని తనను కలవడానికి వచ్చిన జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించడానికి
# ఆదేశాలు ఇవ్వండి


సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ పి .సుంకయ్య

**డోన్ ఫిబ్రవరి 06సూర్య న్యూస్** డోన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం 2024 నవంబర్ మాసంలో జరిగింది ఇప్పటికి మూడు నెలలుగా కౌన్సిల్ సమావేశం జరపకుండా డోన్ మున్సిపల్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వలన ప్రజా సంక్షేమం అభివృద్ధి కుంటూ పడుతుంది డోన్ లో ప్రజా ప్రతినిధుల పాలన కాకుండా అధికారుల పాలన కొనసాగుతుందని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా పాలన కొనసాగిస్తున్నారు డోన్ మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని వెంటనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి ప్రజలకు సేవలు అందించడానికి సంక్షేమ ఫలాలు అందించడానికి మౌలిక వసతులు కల్పించడానికి జిల్లా జాయింట్ కలెక్టర్ గారు వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ పి. సుంకయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ . రంగానాయుడు లు వినతి పత్రం అందజేశారు.





## కృష్ణా గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు
# గెలిపించాలని కోరుతూ ప్రచారం



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు గెలిపించాలని కోరుతూ మండలంలోని తక్కెళ్ళపాడు, అనుమంచిపల్లి, బలుసుపాడు, బూద వాడ గ్రామాలలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు ఆయా గ్రామాలలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2007లో శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తర్వాత ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల నుండి 7 గురు స్వతంత్ర అభ్యర్థులుగా గెలుపొంది (పిడిఎఫ్) గా ఏర్పడి వివిధ తరగతుల సమస్యలపై పనిచేశారు. ఇప్పటివరకు 13 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా ఎన్నికై నిబద్ధతతో, రాజ్యాంగ విలువలతో కృషి కొనసాగించారు. ఈ నేపథ్యంలో ఈ నెల 27న జరిగే కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ప్రజా సంఘాలు బలపరిచిన కే.ఎస్ లక్ష్మణరావు కి మన మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోటా రవి, షేక్ గౌస్ మియా, కాకనబోయిన వెంకటేశ్వరరావు, దంతాల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల అభివృద్ధికి సహకరించండి

మంత్రులతో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి



**పులివెందుల ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని టీడీపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, హోంమంత్రి వంగలపూడి అనితను కోరారు. గురువారం అమరావతి లోని వెలగపూడి సచివాలయంలో వారిని కలిశారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని సమస్యలు గురించి వారికి వివరించారు. దీనికి వారు స్పందిస్తూ ఎమ్మెల్యే జగన్ పట్టించుకోకపోయినా మీ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపినట్లు బీటెక్ రవి తెలిపారు. అన్ని విధాలా పులివెందులను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె మండల టీడీపీ పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకట్రామిరెడ్డి, వేంపల్లె మండల టీడీపీ అధ్యక్షుడు మునిరెడ్డి పాల్గొన్నారు.

## జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందికి రెండు వారాలపాటు
# యానువల్ మొబలైజేషన్ శిక్షణ -ఎస్పి గంగాధర్ రావు

**కృష్ణా బ్యూరో ఫిబ్రవరి 06సూర్య న్యూస్ :** యానువల్ మొబలైజేషన్ శిక్షణ అనేది ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీస్ సిబ్బందికి ప్రతి సంవత్సరం నిర్వహించే ఒక ప్రత్యేక శిక్షణా కార్యక్రమం. ఇందులో పోలీసుల సామర్థ్యాలను మెరుగు పరచడం, ఆధునిక ఆయుధాల వినియోగంపై అవగాహన కల్పించడం, క్రమశిక్షణను బలోపేతం చేయడం, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టడం మొదలైన అంశాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వబడుతుంది. బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్, గార్డు డ్యూటీలు, డాగ్ స్క్వాడ్, పి.ఎస్.ఓలు, డ్రైవర్లు తదితర విభాగాల్లో సేవలందిస్తున్న ఏఆర్ పోలీసు సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొవడం జరిగింది. శిక్షణలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ బి. సత్యనారాయణ పాల్గొని, సిబ్బందికి ఏకే-47 ఆయుధం గురించి పూర్తి వివరాలు అందించారు.







ఆయుధాన్నిసమయోచితంగా ఉపయోగించే విధానం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన మెళుకువలు, సంరక్షణ పద్ధతులు తెలియజేశారు. ??మొబలైజేషన్ లో భాగంగా సిబ్బందికి అన్ని ఆయుధాలపై ప్రత్యేక శిక్షణ అందించబడింది. అదేవిధంగా ఆయుధాల నిర్మాణం, వాటి పనితీరు, శత్రువుపై దాడి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ??అలాగే కవాతు %డ% మాబ్ కంట్రోల్ శిక్షణ ద్వారా పోలీసులు అత్యవసర పరిస్థితులలో గుంపును ఎలా నియంత్రించాలి, ప్రజా రక్షణలో మాబ్ కంట్రోల్ టెక్నిక్స్, వ్యూహాత్మక విధానాలు వివరించబడ్డాయి. ??బందోబస్తు విధులు, ముఖ్యమైన వ్యక్తుల భద్రత, ప్రిజనర్స్ ఎస్కార్ట్, గార్డు డ్యూటీల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సెక్యూరిటీ ప్రోటోకాల్ గురించి వివరించడం జరుగుతుంది. ??అదేవిధంగా సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు, మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు మెడిటేషన్, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి కె. వేంకటేశ్వర రావు , ఆర్ఎస్ఐ శంకర్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ

గ్రామస్తులను విచారిస్తున్న ఉపాధి ఏపీ డి. సాంబశివరావు



**రుద్రవరం ఫిబ్రవరి0 6 సూర్య న్యూస్** మండలంలోని చిత్రేనిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడి పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు ఉపాధి ఏపీ డి సాంబశివరావు విచారణ జరపడం జరిగిందని ఏపీవో ప్రతాప్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల మేరకు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు సుందర్ గ్రామంలో పనులు కల్పించడంలో వివక్ష చూపుతున్నాడని, కుటుంబ సభ్యులు పనికి రాకపోయినా వారి బంధువులకు హాజరు వేస్తున్నాడని చేసిన ఫిర్యాదు మేరకు ఉపాధి హామీ పథకం ఏపీడి సాంబశివరావు ఆధ్వర్యంలో విచారణ చేయడం జరిగిందన్నారు. విచారణలో బయటపడిన వాస్తవాలను నివేదిక రూపంలో సంబంధిత ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విచారణలో గ్రామ పెద్దలు , ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 10వ తేదీ కలెక్టరేట్ కు
# తరలిరండి

సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజయ

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు ఏరియా సమితి సభ్యులు బి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఇంటి స్థలాలను ఇవ్వాలని



అర్జీల నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న సిపిఐ ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావూరి విజ య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాలను పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అర్జీల నమోదు కార్యక్రమం చేపట్టిందని అందులో భాగంగా ఫిబ్రవరి 10వ తేదీన ఏలూరు జిల్లా కలెక్టర్ కు అర్జీలు అందించే కార్యక్రమంలో అర్జీదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గత పదకొండు రోజులుగా ఏలూరు నగరంలోని వివిధ డివిజన్ల లో అర్జీల నమోదు కార్యక్రమం ఏరియా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గతంలో సెంటు భూమి పొందిన లబ్ధిదారులతో పాటు అనేకమంది టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు, ఇప్పటివరకు ఇల్లు మంజూరు కానీ పేద ప్రజలు పాల్గొన్నారని తెలిపారు. కుటుంబ పోషణ భారంగా మారి, సొంత ఇల్లు లేక, పెరిగిపోతున్న ఇంటి అద్దెలు కట్టలేక, పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే దిశగా పూర్తిస్థాయి చర్యలు తీసుకొని గత ప్రభుత్వంలో మంజూరు అయిన ఇంటి స్థలాలను పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లుగా ఇంటి స్థలాన్ని పెంచి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఏరియా సమితి నాయకులు గొర్లి స్వాతి,బి.శ్రీదేవి, ఆలూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 9న ఆత్మకూరుకు ఐదుగురు మంత్రులు రాక

ఖరారైన మంత్రుల పర్యటన

మంత్రి ఆనం ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, సవిత, బిసి జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు ఫిబ్రవరి06 సూర్య న్యూస్** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 9న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు ఐదుగురు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, స్థానిక ప్రజాప్రతి నిధులు హాజరుకానున్నారు. ఈ మేరకు మంత్రుల పర్యటన ఖరారైంది. రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఫరూక్, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత, రాష్ట్ర రహదారులు, భవనములశాఖ మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి ఈనెల 9న ఆత్మకూరుకు విచ్చేయనున్నారు. 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు ఆత్మకూరు టిడ్కో గృహ సముదాయంలో శ్రీ సీతారాములు స్వామివారి ఆలయానికి భూమి పూజ, ఉదయం 10.30 గంటలకు పంచాయతీరాజ్ అతిథిగృహ నిర్మాణానికి శంకుస్థాపన, 11 గంటలకు ఆర్‌అండ్‌బి అతిథిగృహం ప్రారంభోత్సవం, 11.30 గంటలకు నూతన బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమాల్లో మంత్రులు, ఎంపీ పాల్గొననున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు బిసి ఆర్ఎస్ బాలికల పాఠశాలలో పాత్రికేయుల సమావేశం అనంతరం పాఠశాలల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తారు. ఈ కార్యక్రమాలకు ఆయాశాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజ కార్యక్రమానికి
# పలువురు ప్రముఖులను కలిసిన కమిటీ ప్రతినిధులు




**జగ్గయ్యపేట ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పట్టణంలోని విజయవాడ రోడ్ లో 19వ తారీకు ఏర్పాటు చేయనున్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ భూమి పూజను జయప్రదం చేయాలని విగ్రహ కోర్ కమిటీ ప్రతినిధులు పలువురు ప్రముఖులను కోరారు. పట్టణ ప్రము ఖులను రాజకీయ పార్టీల నాయకులను హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో విగ్రహ కోర్ కమిటీ ప్రతిని ధులు పబ్బతి నరేంద్ర, సంక భాస్కర్, తూములూరి అశోక్, అల్లి రవి చంద్, జగ్ తాప్ విష్ణు,ఉత్సవ కమిటీ ప్రతినిధులు , శివాజీ యువసేన అభిమానులు కలసి విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమానికి ఆహ్వానించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్, సీనియర్ నాయకుడు మన్నే శ్రీనివాసరావు ను కమిటీ ప్రతినిధులు కలిసి విగ్రహ ఏర్పాటు విషయాన్ని తెలియజేశారు. విగ్రహ ఏర్పాటు విషయంలో అండగా ఉంటానని తెలిపారు. పట్టణ ప్రముఖులు గాయత్రి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు, జిల్లా అర్చక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు, స్థానిక పెద్ద శివాలయం స్థానాచార్యులు పిల్లల మర్రి నాగకృష్ణ శర్మను, కోర్ కమిటీ ప్రతినిధులు కలిసి ఆధ్యాత్మికంగా యువతరానికి స్ఫూర్తిగా ఉండే విధంగా శివాజీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగకృష్ణ శర్మ మాట్లాడుతూ భూమి పూజ కార్యక్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కోర్ కమిటీ సభ్యుడు, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, ఆర్ఎస్ఎస్ సంఘ ప్రతినిధి, కీసర రాంబాబు ను కలసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు తదితర అంశాలను రాంబాబు అడిగి తెలుసుకున్నారు. విగ్రహ కమిటీ నిర్వాహకులను అభినందించారు.

# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధనలో భాగస్వామినవుతా

బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు పోరాటానికి మద్దతుగా ఉంటా...ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఏలూరు బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల సాధనలో మిగిలిన ఎంపీలతో కలిసి తాను కూడా భాగస్వామిని అవుతానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో బీసీ సామాజిక వర్గానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడానికి పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దిల్లీలోని ఏపీ భవన్ లో గురువారం జరిగిన సెమినార్ కు రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ తాను బీసీ సామాజిక వర్గంలో పుట్టడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని, తాను బీసీని కావడం వల్లే ఈరోజు ఎంపీగా చట్టసభలో అడుగుపెట్టే అవకాశం లభించిందని తెలిపారు. తన కుటుంబం ఎంతో కష్టపడి ఈరోజు ఆర్థికంగా పైకి వచ్చిందని, తద్వారానే తనకు ఎంపీగా పోటీ చేసే వీలు కలిగిందని ఎంపీ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో తమ కుటుంబానికి ఉన్న సన్నిహిత సంబంధాల




నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో యువతకు అవకాశం కల్పించాలనే ఆలోచనతో తనకు ఎంపీగా పోటీ చేసే అవకాశం కల్పించారని తెలిపారు. రాజకీయాల గురించి పెద్దగా తెలియకపోయినా, తెలుసుకొని సార్వత్రిక ఎన్నికలకు 45 రోజుల ముందు రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించిన ఏలూరు జిల్లా ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని ఎంపీ తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి చెందినవారు ప్రతి ఒక్కరూ ఒకటే అర్థం చేసుకోవాలని, ఈరోజు తమ పిల్లలను బాగా చదివిస్తేనే ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉందని సూచించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నతి చేరుకోవాలంటే చదువుకోవటం ఒక్కటే మార్గం అని, ఆ దిశగా తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఎంపీ పేర్కొన్నారు. చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ల సాధన, బీసీ కులగణనకు, ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు తన పూర్తి మద్దతు ఎప్పుడు ఉంటుందని ఎంపీ హామీ ఇచ్చారు.

### ఫిబ్రవరి 11 నుంచి పులివెందుల

# శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి0 6 సూర్య న్యూస్:** భారతదేశంలో మధ్యరంగ క్షే త్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11వ తేదీ



నుంచి 19వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణలు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్స వాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ, 15వ తేదీన గరుడ వాహన సేవ, 16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం 17వ తేదీన బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఫిబ్రవరి 11వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని అనంతరం అదే రోజు ఉదయం 9 గంటల నుంచి సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం 6 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీరంగనాథ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. 12వ తేదీన సింహ వాహన సేవ ,13వ తేదీన చేసే వాహన సేవ ,18వ తేదీన అశ్వవాహన సేవ, 19వ తేదీన హంస వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 17వ తేదీన రాత్రి ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు ఊరేగింపు ఉంటుందన్నారు. బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాత్రి 8 గంటల నుంచి పూలంగళ్ల సర్కిల్ వద్ద ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. 11వ తేదీన శ్రీ పడమటి వీరాంజనేయ స్వామి దేవస్థానం బృందం వారిచే తాళం భజన కార్యక్రమం ఉంటుంది. 12వ తేదీన నులిగొమ్మ శ్రీధర్ శర్మ గారిచే భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం అనంతరం ప్రమీల భాగవతారిణి వారిచే హరికథ కాలక్షేపం ఉంటుంది. 13వ తేదీన శ్రీ యువ రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 14వ తేదీన గాలివీడు డాక్టర్ నాగేశ్వరరావు బృందం వారిచే సాసవల చిన్నమ్మ కథ ఉంటాయి. 15వ తేదీన ఎక్సలెంట్ నాగార్జున స్కూల్ పులివెందుల విద్యార్థులచే డాన్స్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయి. 16వ తేదీన పులివెందుల రాజా కళానిలయం చిన్నారులచే సా%శీ%స్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మ రథోత్సవం 17వ తేదీన ఉదయం నాగయ్య బృందం వారిచే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వేషధారణ నృత్యాలు, గురువులు అంకన్న అమర్నాథ్ బృందం చే చెక్కభజన కార్యక్రమం ఉంటుంది. 18వ తేదీన శివ జ్యోతి నాటక కళానికేతన్ వారికి నవరత్నాలు డ్రామా ప్రదర్శిస్తారు. 19వ తేదీన శ్రీ వాల్మీకి నాట్యమండలి పులివెందుల వారిచే సత్య హరిచంద్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

### ముస్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ ను సన్మానించిన

# బ్రాహ్మణ సంఘం సభ్యులు



**హిందూపురంఫిబ్రవరి 06 సూర్య న్యూస్** హిందూపురం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన డి. ఈ. రమేష్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందనలు గత రెండు రోజులుగా పుర ప్రజలు, అధికారులు తెలుపుతున్నా రు. ఇందులో భాగంగా గురువారం బ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. ఎస్ విద్యాసాగర్ , కాశీ విశ్వనాథ్ (అప్పి స్వామి) ఇంజనీర్ ప్రసాద్ ,మురళి, రవి, పణి ,బ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వాహనాలను తనిఖీ చేసిన

# ఎస్ఐ విష్ణునారాయణ



**పులివెందుల ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** పట్టణ పరిధిలోని వాహనాలను ఎస్సై విష్ణునారాయణ తనిఖీ చేశారు గురువారం సాయంత్రం స్థానిక పూలంగళ్ళ సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలను పరిశీలించారు. పత్రాలు లేని వాహనాలకు, అలాగే హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అలాగే ప్రతి ఒక్కరు తప్పక ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు.

### ముస్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ ను సన్మానించిన

# శివాలయ కమిటీ సభ్యులు

**హిందూపురం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** స్థానిక మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన డి. ఈ. రమేష్ కుమార్ కు శుభాకాంక్షలు అభి నందనలు గత రెండు రోజులుగా పుర ప్రజలు



,అధికారులు తెలు పుతున్నారు. ఇందులో భాగంగా గురువారం నాలుగవ వార్డ్ త్యాగరాజు నగర్ శివాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు గోవింద్ రెడ్డి, రాజశేఖర్ ,ప్రదీప్ ,ఎన్.టి, అశోక్ కుమార్ ,బాబు ,చరణ్, బద్రి ,నరేష్ ,పూజారి అశ్వత్ నారాయణ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన బీసీ,ఈబీసీ, కాపు లబ్దిదారులకు స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు ఆన్లైన్ లో

# దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించండి

**ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేయండి**

**టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** అర్హులైన బీసీ లబ్దిదారులకు స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలికాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లను ఆదేశించారు.గురువారం ఉదయం స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి రుణాలకు దరఖాస్తులు, మంజూరు పై మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల యూనిట్ల మంజూరుకు సంబంధించి జిల్లాలో బీసీ కులాలకు 1673 యూనిట్లు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు 170 యూనిట్లు, కాపు,బలిజ,ఒంటరి, తెలగ కులాలకు 189 యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు..వ్యవసాయం, పాడి పరిశ్రమ, సర్వీసులు, పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ తదితర రంగాలకు సంబంధించి యూనిట్ల స్థాపనకు అవకాశం ఉందని, ఇందుకోసం అర్హులైన లబ్దిదారులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని కోరామన్నారు..మండల వారీగా లక్ష్యాలను కేటాయించడం జరిగిందని, అయితే ఆస్పరి, గోనెగండ్ల, హొళగుంద, కోసిగి, కౌతాళం, కృష్ణగిరి, మంత్రాలయం, నందవరం, పెద్దకడుబూరు , తుగ్గలి మండలాల నుండి దరఖాస్తులు తక్కువగా వచ్చాయని తెలిపారు.. ఈ మండలాల ఎంపీడీఓ లు సచివాలయం సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ స్థాయిలో దరఖాస్తులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.



ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల స్క్రూటినీ ఈ నెల 8 తేదీ నుండి 11 వ తేదీ వరకు నిర్వహించాలని ఎంపీడీవో లు, మునిసిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు..నియమ నిబంధనల ప్రకారం స్క్రూటినీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. స్క్రూటినీ చేసేందుకు లాగిన్, పాస్వర్డ్ లు ఇవ్వడం జరిగిందని, వాటిని పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తులను రుణాల మంజూరు కోసం సంబంధించిన బ్యాంక్ బ్రాంచ్ లకు పంపాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్, ఎంపిడిఓ లను ఆదేశించారు. ఫిబ్రవరి 12 నుండి 14 వరకు జాయింట్ లెవెల్ ఫీల్డ్ వెరిఫికేషన్, ఫిబ్రవరి 15 నుండి 16 వరకు రిజెక్షన్, ఫిబ్రవరి 17 నుండి 20 వరకు ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా డేటా ను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. షెడ్యూల్ ను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.చాలా మంది ఆర్థిక సహాయం లేదా ప్రభుత్వ పథకాలు కావాలని చాలా మంది అడుగుతున్నారని, ఇలాంటి వారికి ఇది చాలా మంచి అవకాశం అని, ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టెలికాన్ఫరెన్స్ లో కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ జాకీర్ హుస్సేన్, ఎంపిడిఓ లు,మునిసిపల్ కమిషనర్ లు పాల్గొన్నారు.

# నేడే శ్రీ సిద్దేశ్వర మహా రథోత్సవం

**వైభవంగా గజోత్సవం..రథోత్సవానికి సర్వం సిద్ధం**

**ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్, ఎస్సై బాల నరసింహులు**

**హొళగుంద ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** చుట్టు పక్కల గ్రామాలతో పాటు ఆంధ్ర,కర్ణాటక సరిహద్దు గ్రామాల ప్రజల ఆరాధ్య దైవమైన హొళగుంద శ్రీ సిద్దేశ్వరస్వామి



మహారథోత్సవం శుక్రవారం ఘనంగా జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రాజ పంపన్నగౌడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. శుక్రవారం మహారథోత్సవం, ఫిబ్రవరి 8వతేదీన లంకాదహనం, 9న వసంతోత్సవ కార్యక్రమాలతో జాతర ఉత్సవాలు ముగు స్తాయని ఆలయ ధర్మకర్త తెలిపారు. 8వ తేదీ స్థానిక కన్నడ కళాకారులచే సామాజిక కన్నడ నాటకం ప్రదర్శించనున్నారు. శనివారం జరిగే లంకాదహనం రోజు రూ.లక్షలు ఖర్చు పెట్టి వివిధ రకాల బాణసంచా కాల్చడం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి అన్ని వర్గాల ప్రజలు తరలి వస్తారు.ఈ రథోత్సవంలో చిన్నారుల కోలాటాలు, పెద్దల బల ప్రదర్శన పోటీలు ఆకర్షణగా నిలవనున్నాయి.అలాగే రథోత్సవం అనంతరం తేరు బజారు మైదానంలో పిల్లల ఆట బొమ్మల అంగళ్లు, మహిళల రంగురంగుల చేతి గాజుల అమ్మకపు అంగళ్లు, తీపి మిఠాయిల అంగళ్లు అన్ని ఏర్పాటు చేస్తారు.

**వైభవంగా గజోత్సవం:-** మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఆరాధ్య దైవంగా ఉన్న శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం వేడుకలలో భాగంగా గురువారం నిర్వహించబడే గజోత్సవం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా చిన్న రథానికి ప్రత్యేక అలంకరణ చేసి దానిపై గజ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి గావించారు. అనంతరం ఆవతాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగి తిరిగి దాని యథాస్థానానికి చేర్చారు. చిన్నారులు పెద్దలు భక్తులు ఈ గజ ఉత్సవంలో కోలాహలంగా పాల్గొని స్వామి వారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.

# ఆకట్టుకున్న బాబి యువ డాన్స్ ఈవెంట్

**మూడవ రోజుకు చేరుకున్న శ్రీ అచ్చం పేరంటాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాలు**

**దెందులూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మండలం లో గాలాయగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవాలు ముడవ రోజుకు చేరుకున్నాయి. భక్తులు




భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. తొమ్మిది రోజులు జరిగే ఉత్సవాలలో భాగంగా ముడవరోజు ఆంధ్రప్రదేశ్ లో ప్రఖ్యాతి గాంచిన యువ బాబి ఈవెంట్స్ ఆధ్వర్యంలో ప్రదర్శింపబడిన డాన్స్ ఈవెంట్ ప్రోగ్రాం సందర్శకులను ఆకట్టుకుంది. ఈ కళాకారులను ఆలయ తిరునాళ్ల ఉత్సవ కమిటీ అభినందించారు.ఈ మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలలో భక్తులను ఆకర్షించేందుకు వివిధ రకాల వేషధారణలు, చిన్నారులకు ఆహ్లాదాన్ని కలిగించేందుకు వివిధ రకాల విన్యాసాలను ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ వారు చేసిన ఏర్పాట్లకు ఉత్సవాలకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.

### రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు

# పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి


**ధర్మవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** ధర్మవరం నియోజకవర్గంలోని భూ సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంకి వెళ్లిన పరిటాల శ్రీరామ్ సత్య ప్రసాద్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఇందులో తుంపర్తి భూ సమస్యలను మంత్రికి వివరించారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలో



గృహనిర్మాణాల కోసం సేకరించిన వ్యవసాయ పొలాలకు పరిహారం అందక గత ఆరేళ్లుగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తుంపర్తిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన 90 మంది నిరుపేద కుటుంబాల నుంచి 2017 నవంబర్ 12న గృహ నిర్మాణాల కోసం 210 ఎకరాల భూమిని పోతులనాగేపల్లి రెవెన్యూ పరిధిలో సేకరించారన్నారు. ఒక ఎకరా పొలం 2 కోట్లు విలువ ఉన్న భూములకు, ఒక ఎకరాకు 5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పగా కొంతమంది రైతులు మాత్రం పరిహారం తీసుకోగా, మెజారిటీ శాతం రైతులు ఒప్పుకోకపోవడంతో ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా అడ్డుకున్న రైతులపై పోలీస్ కేసులు బనాయించిన విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. రైతులకు న్యాయం చేయమని ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని కూడా వారు వివరించారు. అప్పటి నుంచి గత ప్రభుత్వం హయాంలో కూడా రైతులు స్థానిక తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, సెక్రటేరియట్ చుట్టూ తిరిగిన వారికి న్యాయం జరగలేదన్నారు. అప్పట్లో ముఖ్య మంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాంతానికి వచ్చిన సమయంలో ఆయన వాహనశ్రేణికి ఎదురుగా వెళ్లి రైతులు తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పే ప్రయత్నం చేశారు. కానీ అప్పుడు పోలీసులు వారిని రోడ్డుపైనుంచి అన్యాయంగా లాగేసారన్నారు. అప్పట్లో బాధిత రైతులకు పూర్తిస్థాయిలో హామీ ఇచ్చామని చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మీ సమస్యకు పరిష్కారం చూపిస్తామని భరోసా కల్పించమన్నారు. ఇది నమ్మి రైతులు అక్కడ బిజెపి అభ్యర్థి సత్య కుమార్ గెలుపు కోసం ఎంతో కష్టపడి పని చేశారన్నారు. ప్రస్తుతం ఆ రైతులు తమకు పూర్తిస్థాయి పరిహారం ఇస్తారని ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కు ఫోన్ చేయడం జరిగిందని, తుంపర్తి గ్రామ రైతులకు న్యాయం జరిగే విధంగా.. పరిహారం ఎంత ఇవ్వాలన్నదానిపై ఆరా తీస్తామన్నారు. దీనిపై మొత్తం నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. తుంపర్తి బాధిత రైతులకు న్యాయం చేస్తామని మంత్రి శ్రీరామ్ కు హామీ ఇచ్చారు.

# ప్రభుత్వ సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకోండి

**: మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**




**ధర్మవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** పట్టణ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రభుత్వం వారు ప్రకటించిన సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ, ఈ బీసీ, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ల ద్వారా ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకున్న వారు తమ అప్లికేషన్లను ఒక చెట్టు జిరాక్స్ పత్రాలను ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5:00 లోపు మునిసిపల్ కార్యాలయంలో గల హెచ్ -1 క్లర్కు రేవతీకు అందించాలని తెలిపారు. కావున అందరూ గమనించాలని వారు తెలిపారు.

# బీ.సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పొడిగించాలి

**బీసీ కులాల నిరుద్యోగ యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలు ఇవ్వాలి..ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దేవనకొండ ఎంపీడీవోకు వినతి**

**దేవనకొండ ఫిబ్రవరి 06సూర్య న్యూస్** బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగించి అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు సబ్సిడీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల ప్రధాన కార్యదర్శి ఎం. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రతినిధి బృందం గురువారం ఎంపీడీవో సూర్యనారాయణ ను కలిసి మెమోరాండం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో నిరుద్యోగ యువతీ, యువకులు వందల సంఖ్యలో ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బీసీ కార్పొరేషన్ రుణాల ప్రక్రియలో భాగంగా గడువును ఈ నెల ఏడవ తారీకు ప్రకటించడం జరిగిందన్నారు. కానీ తక్కువ సమయం కేటాయించడం వలన కుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు మండల తాసిల్దార్ గారు అందుబాటులో లేకపోవడం వలన ఆలస్యం కావడం జరుగుతుందన్నారు. కనుక బీసీ కులాల నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి




అవకాశాలు కల్పించే దిశలో భాగంగా తక్షణమే గడువు తేదీని పొడిగించి అర్హత కలిగిన బీసీ కులాల నిరుద్యోగ యువతీ యువకులకు బ్యాంకు నందు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. మండలంలో వందల సంఖ్యలో నిరుద్యోగులు ఉపాధి లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి చాలీచాలని బతుకులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా బ్యాంకు నందు సబ్సిడీ రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని వారు తెలిపారు. ఈ నెల ఏడవ తారీఖున చివరి తేదీగా ప్రకటించిన బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువును పొడిగించి మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు భూపేష్, వీరాంజనేయులు, మహబూబ్ బాషా, నరేష్, నరసింహ, శంకర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సి ఎస్ ఐ పరిశుద్ధ పౌలు దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న

## జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామంలో, సి ఎస్ ఐ పరిశుద్ధ దేవాలయం,, సందర్భంగా CSI చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించి, దేవాలయ నిర్మాణానికి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదములు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను కి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, అన్నేపాగ నరసింహారావు, శనగపాడు సొసైటి మాజీ అధ్యక్షులు పారుపల్లి నాగేశ్వరరావు, మైనారిటీ నాయకులు షేక్ సత్తార్, మాదాల వీరయ్య చౌదరి, నల్లపూనేని వెంకట నారాయణ, బజారు సాయి, న్యాయవాది సామినేని రాము, శ్రావణ్,సాయి గ్రామ జనసేన నాయకులు కృష్ణ బాబు, సురేంద్ర,కీసర కరుణాకర్,చక్రధర్, సాయి,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



### త్యాజంపూడి గ్రామంలో...

## పార్థు ఇండియా సేవా సేవలు

**దేవరపల్లి ఫిబ్రవరి06 సూర్య న్యూస్** మండల పరిధిలోని త్యాజంపూడి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పార్థు ఇండియా సేవా సంస్థ బడి తర్వాత విద్యా బోధన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానిఆదిరెడ్డి రాంబాబు ప్రారంభించారు రాంబాబు మాట్లాడుతూ పార్థు ఇండియా చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. గురువారం నాడు చార్జింగ్పూడి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నాకు చాలా ఆనందంగా ఉందన్నారు బడి తర్వాత విద్యాబాలనుకొచ్చే విద్యార్థిని విద్యార్థులు పూర్తిగా ఆహార నిమిత్తం వెయ్యి రూపాయలు ఇచ్చారని హాట్ ఇండియా సభ్యు లు సోమిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ చేస్తున్న సేవలు గురించి వివరించారు స్కూల్ఎహ్ ఎమ్ ఎమ్ స్వామి మాట్లాడుతూ పార్థు ఇండియా చేస్తున్నా సేవలకు మా వంతు సహకారం ఉంటుందన్నారు బుధవారం విద్యార్థులకు పెన్స్ పెన్సలుస్ మరి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి టీచర్ సుభాషిణి పార్థు ఇండియా సభ్యులు కొత్తపల్లి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలుబేటాల, ధర్మరాజు, గుమ్మపు, తమ్మిబాబు గాల్లింకి హేమ కుమార్, సుజాత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



### ఎదోటి మురళీకృష్ణ ఎదోటీ సీతమ్మ పెద్దకర్మకు హాజరైన

## ముక్కా సాయి వికాస్ రెడ్డి





**రైల్వే కోడూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలం కె కందులవారిపల్లి గ్రామానికి చెందిన ఎదోటి మురళీకృష్ణ ఎదోటి సీతమ్మ పెద్దకర్మకు హాజరై చిత్ర పటాలకు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి హాజరై పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు పండుకుంటామని భరోసాని ఇచ్చారు. ఈ కార్యక్రమం జత్తిన వేణుగోపాల్ రెడ్డి, ఎదోటి రాజశేఖర్ నాయుడు, గుత్తి నరసింహ గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి నాయకులు నాయుకులు పాల్గొన్నారు.

## పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే

### : రోటరీ క్లబ్ యొక్క లక్ష్యం

**ధర్మవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యము అని క్లబ్ అధ్యక్షుడు జయసింహా. కార్యదర్శి నాగభూషణ. కోశాధికారి సుదర్శన్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని సాంస్కృతిక



మండలి లో ఈనెల తొమ్మిదవ తేదీ ఆదివారం నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం రోటరీ క్లబ్. శంకరా కంటి ఆసుపత్రి – బెంగళూరు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం 9వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందని. చిలీర దాతలుగా కీర్తిశేషులు చిందులూరు సత్యనారాయణ. భార్య కీర్తిశేషులు పద్మావతమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు. కోడళ్ళు (సత్య కృప సిల్క్స్ హౌస్– ధర్మవరం) వారు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు ఈ హెచ్ ఎస్ కార్డు కానీ. ఆరోగ్యశ్రీ కార్డు కానీ. మిగిలిన ఏ కార్డు కూడా తీసుకొని రావలసిన అవసరం లేదని తెలిపారు. కేవలం ఆధార్ కార్డు. సెల్ఫోన్తో కూడిన చిరునామా ఉంటే చాలు అని తెలిపారు. అదేవిధంగా బీపీ. షుగర్ ఎక్కువగా ఉన్నవారు పరీక్షలు నిర్వహించుకుని తగ్గించుకొని వచ్చిన యెడల వైద్య చికిత్సలను అందిస్తామని తెలిపారు. ఉచిత వైద్య చికిత్సలతో పాటు. ఉచిత భోజనం, ఉచిత ఆపరేషన్. ఉచిత రవాణా సౌకర్యం. ఉచితంగా అద్దాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రజలందరూ కూడా మీకు తెలిసిన వారికి. కుటుంబ సభ్యులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్న శేఖర్ రెడ్డి. హరినాథ్. రామకృష్ణ. సత్రశాల ప్రసన్నకుమార్. కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపు తథ్యం అత్యధిక మెజార్టీ పైనే దృష్టి

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పట్టణంలో శాసనసభ్యులు వారి కార్యాలయం లో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత స్థాయి సమావేశంలో శాసనసభ్యులు & AP PAC సభ్యులు %డ% టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తో కలిసి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దొంతు చిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి NDA కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం అనేది ఎప్పుడో నిర్ణయించబడినది. మన ప్రయత్నం మొత్తం మెజారిటీ గురించేనని ఉమ్మడి కృష్ణ – గుంటూరు జిల్లాల్లో ఆలపాటి రాజా కి ఇచ్చే మెజారిటీలో మన జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ రావాలని ఆ విధంగా క్షేత్రస్థాయిలో అందరూ పనిచేయాలని కోరారు. శాసనమండలి ఎన్నికలకు ఇంకా 20 రోజులు మిగిలి ఉన్నందున ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ ఎన్నికను సవాలుగా తీసుకొని



ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన రాజేంద్రప్రసాద్ కి అనుభవం ఉన్నందున పట్టభద్రుల గళాన్ని శాసనమండలిలో బలంగా వినిపించి సమస్యలు పరిష్కరించడంలో ముందుంటారని పేర్కొన్నారు. ప్రతి 30 మంది ఓటర్లకు ఒక బూత్ ఇన్చార్జి ఉండాలని, ఆ 30 మంది పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓట్లు వేసేలా చూడాలని సూచించారు. చిన్న ఎన్నికైన, పెద్ద ఎన్నికైన పోలింగ్ సరళిలో పటిష్టంగా ఉండాలని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ఉండటం వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. కూటమిలో ఉన్న నాయకులు ఏకతాటిపై వచ్చి పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొరాల సత్యనారాయణ ప్రసాద్, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పొట్లపాంగు బాబూరావు, తక్కెళ్ళపాడు సర్పంచ్ కనుకుర్తి శ్రీనివాసరావు, నలమోలు శివరాం ప్రసాద్ మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ....

## బలోపేతానికి కృషి చేద్దాం

### :చౌలూరు మధుమతి రెడ్డి

**హిందూపురం ఫిబ్రవరి 06సూర్య న్యూస్** స్థానిక నియోజక వర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకురాలు చౌలూరు మధుమతి రెడ్డి ఇటీవలే కెనడా నుండి స్వదేశానికి చేరుకొన్న సందర్భంగా ఆ పార్టీ నాయకులు గురువారం మండల పరిధిలోని చౌలూరు గ్రామంలో చౌలూరు మధుమతి రెడ్డిని పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. భవిష్యత్తు కాలంలో పార్టీ కార్యక్రమాలు,పార్టీని బాలోపేతం,నష్ట పోయిన కార్యకర్తలకు అండగా ,పార్టీని గెలిపించుకునే దిశగా అడుగులు వెయ్యటం మన ముందున్న తక్షణ కర్తవ్యం అన్నారు. హిందూపురంలో పార్టీని ఏకదాటి పైకి తీసుకోని రావడానికి అందరూ సమిష్టిగా కృషిచేద్దామని చర్చించు కొన్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. అనంతరం మధుమతి రెడ్డిని దుశ్శాలువాలతో పుష్ప గుచ్చాలు అందించి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో చౌలూరు సర్పంచ్ నంజప్ప, కిరికెర మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ రంగధాం తదితర నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



### అన్నదాన సేవా కార్యక్రమం

## దైవ సేవతో సమానం

### : యువర్స్ ఫౌండేషన్ సంస్థ

**ధర్మవరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** అన్నదాన సేవా కార్యక్రమం దైవ సేవతో సమానమని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, మాజీ అధ్యక్షులు వై కే. శ్రీనివాసులు. ఉపాధ్యక్షులు సుంకు సుకుమార్. సహకార దర్శి గర్రె రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 300 మంది రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ రిటైర్డ్ రైల్వే ఉద్యోగి పుల్లయ్య గత రెండు సంవత్సరాలుగా ప్రతి మొదటి గురువారం ఈ అన్నదాన సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, భౌతిక సేవలు అందించడం ఎంతో సంతోషదాయకని తెలిపారు. వీరు ఎంతోమందికి ఆదర్శంగా నిలవడం జరిగిందని తెలిపారు. తదుపరి వారికి యువర్స్ ఫౌండేషన్ వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఆసక్తి గల దాతలు యువర్స్ ఫౌండేషన్ కమిటీని సంప్రదించవచ్చునని తెలిపారు.




## మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఏపి ప్రభుత్వ సలహాదారు ఏం.ఎ షరీఫ్

### ఏపి మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల సందర్శన

### అవసరమైన మౌలిక సదుపాయాలపై ఆరా

**వేంపల్లె ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మైనారిటీ పిల్లల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, అందుకు అనుగుణంగా ప్రతి మైనారిటీ విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత



స్థాయికి చేరుకోవాలని ఏపి ప్రభుత్వ సలహాదారు ఏంఎ షరీఫ్ అన్నారు. గురువారం స్థానిక ఏపి మైనారిటీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుగుణమ్మతో పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఆరాతీశారు. ఈ నేపథ్యంలో పాఠశాల అభ్యున్నతిపై ఆరాతీస్తూ.. విద్యార్థినిల సాంద్రత పెంచాలని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా క్లాసులు వారిగా వెళ్లి విద్యార్థినిలతో ఆయన ముచ్చటించారు. పాఠశాలలోని విద్యా, వసతి సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని, ప్రభుత్వం కూడా అన్ని వసతులు కల్పిస్తుందని వివరించారు. అంతేకాకుండా మైనారిటీల సంక్షేమాభివృద్ధికి సిఎం చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ జిల్లా అధికారి ఇబ్రాన్, సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ పర్వీన్ తాజ్, మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, నాయకులు ఫయాజ్, మాబు షరీఫ్, కరిముల్లా, షరీఫ్, పీరా, ఉపాధ్యాయులు, ఎస్సై తిరుపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### రబీ సీజన్ లో ఈ కేవైసీ వేగవంతంగా

## పూర్తి చేయండి

### వ్యవసాయ శాఖ ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్


**గోరంట్ల ఫిబ్రవరి 06 సూర్య న్యూస్ :** ప్రస్తుత రబీ సీజన్ లో ఈ క్రాప్ బుకింగ్ కు సంబంధించి ఈకేవైసీ త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ ఎస్ కె సిబ్బందికి హిందూపురం వ్యవసాయ శాఖ ఏడిఏ జి.ఎం. అల్తాఫ్ అలి ఖాన్ సూచించారు, గోరంట్ల పట్టణం లోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నందు గురువారం మండలం లోని వ్యవసాయ శాఖ సిబ్బందికి సమీక్షా సమావేశం నిర్వహించారు, అలాగే డ్రోన్ కి సంభందించిన 80 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందనితెలిపారు, అలాగే ఏపి ఆర్ ఎఫ్ లో రైతులకు సంభందించిన రిజిస్ట్రేషన్ ప్రారంభించాలని ఆర్ ఎస్ కె సిబ్బందికి సూచించారు, ఆర్ ఎస్ కె సిబ్బంది వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.



### కడప పట్టణంలో 150 మందితో

## శతాధిక కవి సమ్మేళనం

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** ఈనెల 8 9 తేదీలలో కడప పట్టణంలోని ఐఎంఏ హాల్ నందు జరిగే జిల్లా రచయితల మహాసభలలో 150 మంది తో శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లువైస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం తెలియజేశారు. రెండు రోజులు పాటు జరిగిన మహాసభలకు భాషాభిమాని మండలి బుద్ధ ప్రసాద్ , తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథ శర్మ సినీ నటుడు శివకృష్ణ రంగస్థల నటుడు అక్కిరాజు సుందర రామకృష్ణ పాల్గొంటున్నారని ప్రారంభ సదస్సులో 16 పుస్తకాల ఆవిష్కరిస్తామని రెండు రోజుల్లో వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం -రాయలసీమ భాగస్వామ్యం అను అంశాలపై 32 మంది ప్రసంగిస్తారని ఈ సభలు కు ప్రజలంతా పాల్గొనాలని కోరారు.



# మహానంది క్షేత్రంలో దోమల బెడద తగ్గనే లేదు..!

### టీటీడీ వసతి గృహాల వద్ద అస్తవ్యస్తంగా డ్రైనేజీ...దోమలతో భక్తుల ఇబ్బందులు.. నిర్లక్ష్య ధోరణిలో సంబంధిత అధికారులు..?








**మహానంది ఫిబ్రవరి 06 సూర్య న్యూస్**

మహానంది క్షేత్రానికి తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర నుండి వేల మంది భక్తులు వస్తుంటారు. రూము తీసుకున్న తర్వాత వసతి గృహం లోకి వెళ్లి చూస్తే దోమలతో భయపడి ప్రైవేటు రూములకు వెళ్ళిపోతున్నారు. మహానంది క్షేత్రంలోని టీటీడీ వసతి గృహాల వెనుక భాగంలో డ్రైనేజీ పైపులు పగిలి అస్తవ్యస్తంగా మారింది. దీంతో వసతి గృహాల వద్ద దోమల బెడద, ఎక్కువైందని భక్తులు తెలిపారు. ఉదయం, రాత్రి భక్తులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నా, అధికారులకు పట్టడం లేదు. దోమ కాట్లతో కాళ్లు, చేతులు మండిపోతున్నాయి అని భక్తులు వాపోతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు, స్వామి అమ్మవార్ల దర్శనానికి వస్తుంటారు. అనంతరం సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, సేద తీరడానికి వసతి గృహాల్లో, బస చేస్తుంటారు. డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండడంతో, భక్తులు దోమ కాటుకు తప్పించుకోలేకపోతున్నారు. అలయ అధికారులు స్పందించి, దోమల నివారణకు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ మందిరం వార్షికోత్సవం



**వేంపల్లి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కుమ్మరాంపల్లి గ్రామం వద్ద గురువారం శ్రీ కృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కార్య నిర్వాహకులు తిరుమలేష్ ఆహ్వానం మేరకు ఇవాళ సాయత్రం మాజీ ఎంపీటీసీ సభ్యులు జీవి రమణ శ్రీ కృష్ణుని దర్శించుకోవడం జరిగింది. శ్రీ కృష్ణుని దర్శనం అనంతరం ఆలయ పూజారి తీర్థ ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో , భాను కిరణ్ రాయల్, పోతిరెడ్డి శివ, కోనేటి మహేశ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా తన సేవా కార్యక్రమాలను నిరంతరం

**కంబాల శ్రీనివాసరావు సేవలు**

**చర్చి పాస్టర్ కుమార్తెకు వైద్య ఖర్చులకు**

**పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం**

**తూర్పుగోదావరి /గోకవరం ఫిబ్రవరి 06సూర్య న్యూస్:** కులమతాలకు అతీతంగా తన సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు. అనారోగ్యంతో



బాధపడుతున్న చర్చి పాస్టర్ కూతురు వైద్య ఖర్చులకోసం పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సీతానగరం గ్రామంలోని బిలీవర్ ఈస్టర్న్ చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ కూతురు సైనికి గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుంది. ఆమెను కుటుంబ సభ్యులు రాజమండ్రి ఆసుపత్రిలో వైద్య సేవలు నిర్వహిస్తున్నారు. ఆమె పరిస్థితిని పాస్టర్ మందపాటి సతీష్ కుమార్, బీజేపీ దళిత యువత బీజేపీ దళిత నాయకులు వరసాల ప్రసాద్ ద్వారా కంబాల శ్రీనివాసరావుకి తెలపగా తక్షణమే స్పందించి అయన యువతి వైద్య ఖర్చులు కోసం పది వేలు రూపాయలు ప్రకటించారు. అ నగదును వరసాల ప్రసాద్, బీజేపీ దళిత యువత సీతానగరంలోని యువతి తండ్రి పాస్టర్ డేవిడ్ రాజ్ కి అందజేశారు. ఈ సందర్భంగా వరసాల ప్రసాద్ మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావుకి కులం, మతం అనే బేధాలు లేవని, ఆయనకు మానవత్వమే, ముఖ్యమని అన్నారు. కుల,మత రాజకీయాలకు అతీతంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అయ్యా కష్టమని ఆయన వద్దకు వచ్చిన ఎవరికైనా సాయం చేసే గుణం కలిగిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, కందికట్ల మూర్తి, వరసాల రవి, మోటపర్తి అభిలాష్, పిల్లి హర్ష, కేబుల్ రాజు, వజ్రంగ్ మురళి, నేతల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న పోలీసులు స్వాధీనం చేసుకున్న పలు వస్తువులను బహిరంగ వేలం

**అల్లూరి సీతారామరాజు /రంపచోడవరం ఫిబ్రవరి 06: సూర్య న్యూస్:** జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఈనెల 7న పోలీసులు స్వాధీనం చేసుకున్న పలు వస్తువులను బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు రంపచోడవరం మెజిస్ట్రేట్ తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనవలసిన పాట దారులు తమ ఆధార్ కార్డు తీసుకురావాలని పాట జరిగిన వెంటనే వేలం సొమ్మును చెల్లించాలని మెజిస్టేజ్ సూచించారు.

## మహానంది క్షేత్రంలో ముందు భాగంలో సర్పం హల్చల్

**పడగ విప్పి ఆటాడిన సర్పం...భయబ్రాంతులకు గురైన భక్తులు**

**వెంటనే పాములు పట్టే మోహన్ కు సమాచారాన్ని ఇచ్చిన దేవస్థానం సిబ్బంది**







**మహానంది ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** మహానంది క్షేత్రం ముందు భాగంలో నాగు సర్పం హల్చల్ చేసింది. అక్కడ ఉన్న భక్తులు భయపడి అక్కడ ఉన్న దేవస్థానం సిబ్బందికి తెలుపగా పాములు పట్టే మోహన్ కు తెలియ జేయడం జరిగింది. అక్కడే ఉన్న మోహన్ వెంటనే వచ్చి పాముల ు పట్టి కొద్దిసేపు ఆడించి పాల ప్యాకెట్ తీసుకొచ్చి పాలు తాపాలని చూడగా అక్కడ ఉన్న నాగుపాము బుసలు కొడుతూ ఉండడంతో అక్కడే ఉన్న భక్తులు భయభ్రాంతులకు గురయ్యారు వెంటనే నాగుపామును సంచిలో బంధించి అడవి ప్రాంతంలో వదిలేయడం జరిగింది.

# 11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

**సమస్యను పరిష్కరించుకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం -ఏపీఎండిసీ పబ్లిక్ స్కూల్ సబ్ స్టాఫ్**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట ఏ పీ ఎం డి సి పబ్లిక్ స్కూల్లో పని చేస్తున్న స్కావెంజర్స్ హౌస్ కీపర్స్ గత మూడు సంవత్సరాల నుండి పని చేస్తున్న సిబ్బందిని పని చేసిన మూడు నెలలు జీతం అడిగినందుకు ఎటువంటి నోటీసు లేకుండా ఉషోదయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ యాజమాన్యం పదిమంది సబ్ స్టాఫ్ స్కావెంజర్స్ హౌస్ కీపర్స్ నీ జనవరి ఒకటి నుండినిర్ధాక్షణంగా గెంటేసారని అన్నమయ్య జిల్లా కమిటీ సిఐటియు జిల్లాఅధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ గురువారం 11వ రోజు రిలే దీక్షలను సందర్శించి ఆయన మాట్లాడుతూ నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్న ప్రిన్సిపుల్ ఎంప్లాయర్ ఏపీఎండిసి సిపిఓని ఎండి స్పందించి సమస్య పరిష్కరించకపోవడం నిర్లక్ష్యంగా ప్రవర్తించడం చాలా దుర్మార్గమని తెలిపారు దళితులు బీసీలు గిరిజనులుగా ఉన్నటువంటి శ్రామిక మహిళలు కష్టజీవులు పనిచేస్తే పొట్ట నింపుకునే కడు పేదలని రోడ్డున పడేశారు అన్నారు కాంట్రాక్టర్ మహేష్ గతంలో ఇక్కడ పని చేసిన కార్మికుల పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు స్వాహా చేశారన్నారు ఇప్పటికీ పనిచేస్తున్నవారికి పిఎఫ్ స్లిప్పులు అడిగితే సమాధానం లేదన్నారు యాజమాన్యం వాటా కట్టకుండా కార్మికులను దగ్గరే కడుతున్నారన్నారు. ఇది చట్ట వ్యతిరేకం అన్నారు ఇటువంటి కాంట్రాక్టర్ కి ఎలా అగ్రిమెంట్ చేస్తారని ప్రశ్నించారు పాఠశాలను కనీస నిబంధనలు పాటించని కాంట్రాక్ట్ ని తక్షణం బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు అక్కడ పనిచేస్తున్న సబ్ స్టాప్ ని 40 మంది మంది చేయాల్సిన పనిని 20 మంది చేత చేయాలని ఒత్తిడి చేస్తూ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు కనీసం వారికి మధ్యాహ్న భోజనం పెట్టకుండా కడుపు మాడుస్తున్నారన్నారు ఇది యాజమాన్యం పైశాచికత్వం అన్నారు సమస్యల పరిష్కరించకుంటే సబ్ స్టాప్ అందరితో కలిసి సమ్మె చేస్తామని హెచ్చరించారు యాజమాన్యానికి ఇప్పటికే నోటీసు ఇచ్చిఉన్నామని గుర్తు చేశారు.




## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ పై బాపట్ల టౌన్ ముఖ్య నాయకులతో సమావేశం

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లా బాపట్ల నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులుగా నియమింపబడిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపా నంద రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఆలపాటి రాజా గెలుపుకు కృషి చేయాలని నాయకులను కోరిన ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తో బాపట్ల ఇంచార్జ్తో కలిసి బాపట్ల టౌన్ నందు ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తులని గెలిపించాలని శాసనసభ్యులు బత్తుల

**ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓట్ల అభ్యర్థన**

**తూర్పుగోదావరి/ రాజానగరం ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ్య యూనివర్సటీ లో పలు విభాగాలకు చెందిన గ్రాడ్యుయేట్స్ ని లెక్చరర్స్ ని, హెచ్ ఓ డి లను అన్ని డిపార్ట్మెంట్ ల ముఖ్య అధికారులను వ్యక్తిగతంగా కలిసి ఎన్డీఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన విద్యావంతుడు, సమస్యల పట్ల అవగాహన కలిగి ప్రజా సమస్యలపై వెంటనే స్పందించేవాడు, శాసనమండలిలో పట్టభద్రుల సమస్యలపై గళమెత్తి వారి సమస్యలను తీర్చగలిగేవాడు, అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండి విద్యార్థులు ఉపాధ్యాయులు పట్టభద్రులు నిరుద్యోగ సమస్యలు తీర్చగలిగే సామర్థ్యం ఉన్నవాడు పేరాబత్తుల రాజశేఖరం ని గెలిపించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి సహకరించాలని మీ అమూల్యమైన ఓటు మొదటి ప్రాధాన్యత పేరాబత్తుల రాజశేఖరం కి 1 నెంబర్ తో వేసి అఖండ మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ కరపత్రాలు అందజేసిన బత్తుల దంపతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.





## పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





**కర్నూలు ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** పాఠశాలలు బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మండల విద్యాశాఖ అధికారులను ఆదేశిం చారు. గురువారం పాఠశాలల బలోపేతం – రీస్ట్రక్చరింగ్ అంశం పై కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, డిప్యూటీ విద్యాశాఖాధికారులతో, మండల విద్యాశాఖాధికారులతో కలెక్టర్ కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండల విద్యా శాఖాధికారులతో మాట్లాడుతూ విద్యా శాఖ రూపొందించిన గైడ్లైన్స్ ప్రకారం పాఠశాల విద్యా వ్యవస్థ బలోపేతం అయ్యేలా ప్రతిపాదనలను రూపొందించాలని సూచించారు. ఎమ్మిగనూరు, ఆలూరు, మంత్రాలయం, కర్నూలు నియోజకవర్గాలకు సంబంధించిన క్లస్టర్ల వారీగా పాఠశాలలు, విద్యార్థుల వివరాలను మండల విద్యా శాఖాధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, డిఈఓ శామ్యూల్ పాల్, డిఆర్డిఎ పిడి నాగశివలీల, డి పి ఓ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు...

**పుట్టపర్తి ఫిబ్రవరి 06 సూర్య న్యూస్** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి విరత్న ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు. గురువారం జిల్లాలోని పలు పాఠశాలలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు అవ గాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. రహదారి భద్రత నియ మాల గురించి ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి విలువైన ప్రాణాలు కాపాడు కోవాలని పోలీస్ అధికారులు తెలియజేశారు. రోడ్డు మీద ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు పై ఏర్పాటు చేసిన వేగ పరిమితి, ప్రవేశము నిషిద్దము, పార్కింగ్ నిషేదము, వాహన పార్కింగ్ ప్రదేశము మరియు ఇతర సమాచార సూచిక బోర్డు లను అనుసరించి సురక్షితముగా వాహనములు నడపాలని సూచించారు. పాఠశాల విద్యార్థులకు విధిగా హెల్మెట్ వాడకం ,సీటు బెల్ట్ ధరించాలని పాఠశాలల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు వివరించారు విద్యార్థులకు రోడ్డు భద్రత మహోత్సవాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత

**ఓటు వేసి గెలుపించండి :ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు**

**రాజమహేంద్రవరం (సిటీ) ఫిబ్రవరి 06 సూర్య న్యూస్:** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పట్టభద్రులను కోరారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలోని 15వ డివిజన్లో ఆయన గురువారం రాత్రి స్థానిక నాయకులతో కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సదరు డివిజన్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఓట్లు వేసి గెలుపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరానికి ఒక్క అవకాశం ఇస్తే పట్టభద్రుల ప్రయోజనాలను కాపాడుతారన్నారు. నిరుద్యోగుల సమస్యలనూ ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఏడేళ్ల తర్వాత ప్రజా ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లింపులు, వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. 2023లో టీడీపీ గెలిచిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలు రాష్ట్ర రాజకీయ ముఖచిత్రాన్నే మార్చేశాయన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఏ విధంగా అయితే కృషి చేశారో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా రెట్టింపు స్థాయిలో కృషి చేసి రాజశేఖరానికి విజయం చేకూర్చాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్లో పార్టీ సింబల్ ఉండదని.. క్రమ సంఖ్యలో నెంబర్లు ఉండి పేర్లు మాత్రమే ఉంటాయని... కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం పేరు ఎదురుగా ఉన్న గడిలో 1వ నెంబర్ వేసి ఆయనకు అఖండ విజయం చేకూర్చాలని ఓటర్లను కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



